UNIVERSAL
LIBRARY
OU_204401
UNIVERSAL
LIBRARY

OUP—24—4-4-69—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T82/S49K Accession No. T2043

Author [illegible]


Title [illegible]

This book should be returned on or before the date last marked below.



గీ. తండ్రి! లోకేశ! పరమాత్మ! • ధర్మనిరత!
కపటభక్తుని మాయలఁ • గల్ల జేసి
కనఁగ మమ్ముల నీవు క్రీ•గంట నెపుడు
భక్తి నిదె నమస్కారంబు • బరపుచుంటి.





# కృతిసమర్పణము.

క॥ శ్రీకరుఁడును దినకరుఁడు సు
ధాకరుఁడును జగము లెల్లఁ ♦ దను దా నగుచున్
ఏ కారణములకును దా
నే కారణుఁ డనఁగ నొప్పు ♦ నీశ్వరుఁ డెపుడున్.

క॥ లోకము నీవే యగుచును
లోకము నీలోన గొనుచు ♦ లోకమునందున్
శోకము లేకుండఁగ నా
నాకమొ యనునట్లు సేయ ♦ నాథుఁడ వీవే.

ఉ॥ ఎవ్వఁడొ యొక్కఁడే యచట ♦ నిచ్చట నెల్లెడ నుండువాఁడొ యా
యెవ్వఁడు యెల్లర న్గనుచు ♦ నెవ్వనికి న్గనకుండువాఁడొ యా
యెవ్వఁడు యెల్లర న్వినుచు ♦ నేరికి విన్కను బల్కువాఁడొ యా
యెవ్వఁడు యెవ్వఁడో యతని ♦ కిత్తును గ్రంథము భక్తితోఁ గృతిన్.

గీ॥ లోకకళ్యాణసంకల్ప ♦ లోలుఁ డగుచు
గాంధిసుచరిత్ర మాహాత్ముఁ ♦ గాంతియుతుని
సృష్టిజేసిన యమ్మహా ♦ శక్తి నాత్మ
దలఁచి యీ గ్రంథరచనకు ♦ దరినిగంటి.

గీ॥ అట్టి భగవంతు నెద నిల్పి ♦ యుల్లఁ గవితఁ
బ్రజ్వరిల్లెడు భావప్ర ♦ పంచ మెల్లఁ
గృష్ణపరమాత్మఁ గన్నంతఁ ♦ గాంత రాధ
మనము బొంగుచు లీల మై ♦ మరచు నట్లు.

గీ॥ రావణునిగర్వ మడఁచిన ♦ రాముఁ డెవఁడొ
క్రూరకర్ములఁ ద్రుంచిన ♦ కృష్ణుఁ డెవఁడొ
భువిని రాజ్యంబు ఛీ యన్న ♦ బుద్ధుఁ డెవఁడొ
యట్టితేజస్సునకు నేను ♦ యంజ లిడుదు.

గీ॥ దేశహిత మంచు జనముల ♦ నాశఁగొలుపు
కపటమహనీయతామస ♦ కలుషమతుల
సందడుల లోకమునకు నై ♦ సంగ్రహముగఁ
దెల్పి నాదగు విధిని నేఁ ♦ దీర్చుకొందు.

# కపటదేశభక్త పట్టాభిషేకము.

## నాంది

గీ॥ తామసుండును సాత్విక ధామము పోల్కి
వెలుగుచుండియు జనముల కిలను హాని
నెదను దలచిన వెన్వెంట నెల్లఁ దెలిసి
యుభయు మొసఁగుచు రక్షించునట్టి యీశ్వ
రుండె మమ్ముల నెవుడుఁ గాపాడుఁ గాత!

## ప్రస్తావన.

[ప్రవేశము : సూత్రధారుఁడు]

సూత్ర—ఏమి! ఈ గ్రీష్మకాల వైచిత్ర్యము! సూర్యుఁడు మేఘాంతర్గతుఁడై యున్నను నీ నభోపరాగ మాతపహిత మగుచు దోషమలినము లై మానవహృదయముల నెట్లు చీకాకుపరచు చున్నయది! మింటిరాజ్యమున కంతకును నా దినకరుండే చక్రవర్తిగఁ బట్టాభిషిక్తుండై యున్నట్లు తోఁచనగును గదా! ఆ పంకజమిత్రుని జూచిన యా చంద్రతారాగణంబు లన్నియు నెట్లు భయం బందుచు వెలవెల లాడుచుండును! అట్టి మహాతేజస్వి కా గ్రహజాలము భీతిలునట్లె మానవు లీ భూ

లోకంబున సజ్జనులకు గౌరవసూచకంబుగను దుర్జనులకు భయ
సూచకంబుగను వడంకుచు నుందురు గదా! ఎట్లయినను
భూమ్యంతరిక్షముల కెల్ల నాకే సంబంధసూత్రము లన్వయింప
జాలవు సుమీ! ఓయీ!

[నేపథ్యమున]

ఓహో! భారతవాసులారా!

గీ॥ సూర్యుఁ గన దూరదర్శిని ♦ సూటి నిలిపి
గణితశాస్త్రజ్ఞుఁ డాసించు ♦ గ్రహణకాల
మట్లె యా రాహువో కేతువో ♦ యట్లెఁ గపటుఁ
గానఁ బరిశీలనగ వానిఁ ♦ గనుఁడి యిప్పుడె.

సూత్ర—భరతపుత్రా! కపటమహాశయుని ప్రభావము భారతవర్షం
బుననే గాక భూలోకం బంతటను విదితం బగుఁగాక!

[ప్రవేశము: నటి]

నటి—జీవితేశ్వరా! "ఓయి" అనుచుంటివే - అది యేరిని?

సూత్ర—నిన్నే!

నటి—నా పేరు "ఓయి" కాదు.

సూత్ర—అయినను ఆర్యగౌరవాచారములనుబట్టి యట్లు పిలచుట తట
స్థించుచున్నయది.

నటి—పేరుబెట్టి పిలువఁగూడ దనియా? నూతనశకపు పురుషు
లెల్లరు దమభార్యల నామంత్రణమున యథార్థనామములనే
యుపయోగించుచున్నారు. కాని, పూర్వపు "అచ్చమ్మ
పిచ్చమ్మ" నామము లన్నియు నిప్పుడు మార్పు నందియున్నవి.
పూర్వపు అచ్చమ్మ నిప్పు డచ్చమ్మ యని పిలచినచో "ఏది!
చెప్పు!" అనును.

సూత్ర—ప్రేయసీ! అట్లైనచో నిప్పు డేమనవలయును?

నటి—ఏ రుక్మిణీదేవి యనియో లేక యే శారదాంబ యనియో
పిలువవలయును.

సూత్ర—మనోహారిణీ! ఇపుడు ని న్నేమని పిలువవలయును?

నటి—'సరోజాక్షి' యనియో 'చంద్రరేఖ' యనియో 'స్వర్ణముఖి' యనియో 'నగరాజకుమారి' యనియో లేక (సిగ్గును నటించుచు) 'సుశీలాదేవి' యనియో పిలువఁగూడదా!

సూత్ర—అహా!

గీ॥ కొండ లంతటి ఘను లెన్నొ • నిండియుండ
సరసముల కిట్లు తగునొకో • సతిరో! నీకు

నటి— రసము లేనట్టి భాషణ • రాయిఁ బోలు
మనము సూచింపు సుమ్మి! యో • మాన్యచరిత!

పోనిండు! ఈ యనవసర తర్క మేల? ఇప్పు డే ఋతువును వర్ణింతును?

సూత్ర—ఈ గ్రీష్మఋతువునే వర్ణింతువుగాక!

నటి—మనోహరా! కాంచితే?

గీ॥ గ్రీష్మఋతుధర్మయుగ్రింపు • గ్రిడలకును
మనుజపశుపక్షివృక్షస • మాజ మెల్ల
బ్రాణము ల్దను స్వస్థాన • బలము వీడఁ
గుప్పుచున్నాఁడు యనిలుండు • నిప్పువేడి.

అబ్బా! ఈ గ్రీష్మకాలమునఁ బగటివేళ లీఘోరవహ్నిని దాల్చి యున్నను రాత్రులయందు వీచెడి యీ మలయమారుత మెంతటి హాయి నిచ్చును! హృదయేశ్వరా! ఈశ్వరసృష్టియందలి చిత్రము లిదేరీతిగ నుండునుగదా!

గీ॥ ఈశ్వరసృష్టిజూడంగ • నిట్టివింత
లెన్నొ యుండును మానవు • లెఱుక లేక;
తేరు వెన్నయు క్షీరమునం • దీరి తగువ
దైవచిత్రము లదేరీతిఁ • దనరుచుండు.

(నేపథ్యమున)

ఉ॥ ఎవ్వఁడు దేశభక్తియను ♦ నేర్పునఁ బల్కునో సింహవ్యాసముల్
యెవ్వఁడు మాయ లెన్నిటినొ ♦ యెప్పుడు లోనఁ దలంచుచుండునో
యెవ్వఁడు విత్తమన్న భువి ♦ నేరికి న్యాయము దల్పఁజాలఁడో
యెవ్వఁడో వాఁడు జాలెదను ♦ యెల్లెడఁ నూతనభారతంబునన్.

ఓరోరీ కపటదేశభక్తా! వ్యర్థప్రలాపీ! ఎంతకాలము నీ విట్లు బ్రపంచమును మోసపుచ్చుచుండఁగలవు! దేశభక్తుండ నని విఱ్ఱవీగుచు గపట మార్గోపార్జిత ధనమదాంధత్వమున గన్నును మిన్నును గానక సంచరించుచుంటివా! చక్రవర్తు లంతటివార లంతరించి యున్నారు. ఇఁక నీవా యీ భూలోకంబున నట్టిగట్టుకొని వ్రేలాఁడు చుండగలాఁడవు? ఇదె! కపటదేశభక్తసంహారమునకుఁ బూనుకొంటిని! కాచుకొమ్ము.

సూత్ర—ఏమి! కపటదేశభక్త సంహార మొనర్ప నెవఁడు బూనుకొనెను? (ఆలోచనను సూచింపుచు) అహో! తెలియ వచ్చినది.

నటి—ఆతఁ డెవఁడు? మనకపటదేశభక్తాగ్రేసరుఁ గూర్చి యింతటి సాహస మెవఁడు తలపై నిడుకొనియెను?

సూత్ర—మన యయ్యారు వినాశకాల మాసన్న మగుటచేఁ దన నేస్తుండగు నొక సాధువర్తనుని మోసగించుటయేగాక, యాతని దీవ్రదుర్భాషలకు లోనుబఱచి, తుదకుఁ గండకావరమునఁ బిడికిలెత్తి కొట్టనుగూడ నుద్యుక్తుం డయ్యెనట. అంతట నా మిత్రుండు కడుంగసలి యీ దుష్టునియొక్క చారిత్రము నొక చిత్రవైఖరి రచించె. ఆగ్రంథ మెట్టి దనిన—

గీ॥ శైలిఁ జూచిన మృదులమై ♦ శంక లేక
భావములు జాల గంభీర ♦ భాతి నుండి
యంబరంబున సంచార ♦ మందినట్టు
లుండు దీనిని బఠియించు ♦ చుండు వేళ.

నటి—అట్టి సద్గ్రంథమా! కొంతపరుషభాష యుండియుండునేమో! అయ్యది సద్గ్రంథ మెట్లగును?

సూత్ర—వాల్మీకిమహర్షి రామాయణంబున రావణుని యొక్క దుండగముల వర్ణించియుండెను. అట్టి రావణుని చరిత్రాంశమును గలియున్న రామాయణము సద్గ్రంథమునకు దూరమయ్యెనా? దుష్టదుర్యోధనుని చేష్టల వెలువరచిన వేదవ్యాస విరచితంబగు మహాభారతమును మనము పరిత్యజింపనగునా? సైతానుని పాపసముచ్ఛ్రితపరాక్రమజీవితమును జిత్రించిన యాంగ్లమహాకవి మిల్టన్ యొక్క వీరరసైకహిత గానమును గోరి మన మానందించుటలేదా! అటులనే మా నవ ప్రపంచముయొక్క దిగ్దర్శనమును బ్రతిబింబించిన యీ గ్రంథమహార్ణవదర్పణమున విద్యాభ్యసనము నొనర్చుటయందుఁ దప్పేమున్నది? పాప మా కపట దేశభక్తుని మాయా యశో వికాసమును మనోగర్వచిహ్నములును గూడ నప్పుడే వాడు మొగము బట్టుచున్నవి. గ్రంథస్థాంశములయొక్క కారుమబ్బు లెంత శీఘ్రముగ భరతవర్ష మంతయు గ్రమ్ముకొనుచున్నవి!

గీ॥ ధనబలంబున నున్మత్త♦తను వహించి
దేవదేవుని వెలిపైన ♦ దెలియునట్టి
కపటభక్తుండు లోనయ్యెఁ ♦ గాలపాశ
మునకు; రాముఁ డంతటివాఁడె ♦ వనమునందుఁ
బడఁడె పడరానిపాట్లను ♦ బహుళభంగి!

నటి—పాపము! ఆతని శూరలేఖినికి మన కపటదేశభక్తుండు గుఱి యయ్యెనా? ఎంత కష్ట మెంత కష్టము!

గీ॥ కాలితోఁ దన్నఁ దొలఁగునో ♦ గీలు యొకటి
కత్తిఁ బైదూసి విడచినఁ ♦ గండ లుబ్బు
ఖడ్గమునఁ బొడిచిన నొక్క ♦ గాయ మగును
గుండుతోఁ దూల్చినను బడు ♦ బండవోలె;
లేదు సరిమొద్దికవి శూర♦ లేఖినికిని.

అట్టి కవిశేఖరుని మన కపటయ్య యేలఁ దూలనాడెను?

సూత్ర— గీ॥ కాకతాళీయముగ నది ♦ గల్గలేదు;
ఈశ్వరాజ్ఞన బట్టియే ♦ యిట్లు మూడె;
దుష్టుఁడగు గపటికి దూర♦దృష్టి లేమిఁ
దనదు శాత్రవుబలమును ♦ గనఁగలేక
పడియె గోతను నొడలెల్ల ♦ బాడి గాఁగ.

రావణుండు జానకీదేవిని గొనకుండియున్న శ్రీరామచంద్రుఁ డాతనిపై దండు వెడలియుండునా! దుష్టశిక్షణ కెద్దియో యొక నిమిత్తకారణము నీశ్వరుఁడు సదా కల్పించుచుండును గదా! అయినను యీశ్వరాజ్ఞయును గర్మానుభవమును దాటుట కెవరి తరము! మన కపటయ్యయొక్క దుష్ప్రవర్తనమే యింత దెచ్చెను మఱియు నీతని దుండగములు వేఱువిధముగ లోకప్రఖ్యాతములగు టెట్లు? ఇయ్యదంతయు నీశ్వర సంకల్పమే.

నటి— ప్రాణకాంతా! ఇట్టి దుష్టునియొక్క చారిత్రప్రకటనమునఁ బ్రపంచకమున కేమి మేలొదవఁగలదు?

సూత్ర— హృన్మిత్రమా! నీ విట్టి సూక్ష్మవిషయమును గ్రహింపఁజాలకుంటి వని నాకుఁ గడు విచారం బగుచున్నయది. చూడుము!

గీ॥ వెల్గు కాంతిచ్చుఁ జీకటు ♦ లెడలిపోవ;
కలుగు నానందమును జింత ♦ దొలఁగి నంత;
తిమిర దేశంపుభక్తు శో♦ధించిచూడ
నల్లె గ్రాహ్యమా స్వర్గంపు♦టధికభక్తి॥

ఇదియునుగాక, యిట్టి గ్రంథపఠనఫలితముగఁ గననగు ప్రపంచజ్ఞానసహాయంబున మనుజుం డట్టి దుష్టమానవునకు దూరం బగుచు క్షేమమును గాంచనగును గాదె!

గీ॥ చింతలకు నాలయమ్మగు♦వింతభువిని
బూరుషుని కిట్టి సద్గ్రంథ♦తీరు లవగ

జలధిమధ్యంపుటోడల•చలనములకు
లేవుదీపంబు గాంతుల•రీతి నుండు.

(నేపథ్యమున)

ఎవరయ్యా అక్కడ ?

సూత్రి—మేము నటీసూత్రధారులము. కపటదేశభక్త చారిత్రమును నాటకరూపమున బ్రదర్శింపనై యున్నాము.

(మరల నేపథ్యమున)

మంచిది. ఇప్పుడే యీభరతమాత కపటదేశభక్తాది మహానటకవీరులయొక్క చిత్రవిచిత్రాడంబరహింసప్రదర్శనములగూర్చి యీ జగన్నాటకసూత్రధారునితో మొఱవెట్టుకొని యీ సర్వాంతర్యామి యొక్క దీవనల గైకొని వచ్చి యున్నది. ఆభగవంతుఁడా కపటదేశభక్తుని సన్మార్గునిగఁ ద్రిప్ప నెంచి యందులకు ప్రజలయొక్క సంతోషమును సూచించునట్లా తని పట్టాభిషిక్తునిగఁ జేయనగు నని యీ మహావిష్ణు వాజ్ఞాపించి యున్నాఁడు.

సూత్రి—సంతోషము. అటులైనచో మనము కపటదేశభక్తపట్టాభిషేకనాటకమునే బ్రదర్శింతము. లోకకల్యాణ మగుఁగాక !

# కపటదేశభక్త పట్టాభిషేకము.

## ప్రథమాంకము.

### ప్రథమ రంగము :

(ప్రవేశము : కపటమహాశయుఁడు, అహంభావరావు, దైవికరావు)

అహం—మిత్రమా ! కపటమహాశయా ! నీవు పొరబడుచుంటివని నా నమ్మకము. ఈ స్వరాజ్యసంఘాధ్యక్షభారమును వహించు నాకు ధైర్యము చాలకున్నది.

కపట—ఏమి ! అట్లనియెదవు? కురుక్షేత్రసంగ్రామమున నా దుర్యోధనునికి కర్ణుఁ డెట్లు తోడ్పడియెనో అటులనే నేనును యీ మహాత్కార్యమును సాధించుటయందు నీకుఁ దోడ్పడఁగలను. నీ కింకను భయమేల ?

అహం—అట్టి తోడ్పాటువలన తుట్టతుద కా దుర్యోధనుని కేమి లాభ మొదవెను?

కపట—అట్లైనచో నీవు "నోబుల్ బ్రూటస్" వంటివాఁడ వనుకొమ్ము. నేను లోకజ్ఞానియగు 'క్యాసియస్' వంటివానిని. ఇప్పుడో ?

అహం—వారును చివర కపజయమునుపాలై యుండిరిగదా !

కపట—(స్వ:-ఈతని యొప్పించుట కింకేమి చెప్పుదును!) మిత్రమా! మన మిరువురమును నీకార్యమును జయప్రదముగ నెరవేర్పఁ—గృష్ణార్జునులవలె మెలంగుదుము గాక !

అహం—ఈ మహాభారతవీరుల స్నేహబంధమును మనము జ్ఞప్తియం దుంచుకొనుట మంచిదే! కాని, కామినీకాంచనముల యెడ మన కుండెడి యపేక్షాఫలితముగ గలుగు నైతికదుర్బలత్వ మున కేనాటి కే కీడు వాటిల్లునో యని నాకుభయమగుచున్నది.

కపట—ఏమి! అట్లధైర్య పడెదవు? దేశహితార్థమై యీ స్వార్థహిత మగు తుచ్ఛవాంఛలను మన మదపునం దుంచఁజాలమా?

అహం—అట్లు చెప్పుట సులభమే కాని చేయుట దుష్కరము. ఆదయా మయుండగు భగవంతుఁడు మానవ హృదయాంతరాళమున దుష్టసంకల్పముల కేల స్థానము నీయవలయునో నేఁ దెలియఁ జాలకున్నాను. నా కీసంశయము తీరకుండుటచేఁ గ్రిందఁబడుచు, లేచుచు, మరలఁ గ్రిందబడుచు - ఈ ముఱికికూపమునందు మునుఁగుచుఁ దేలుచుఁ గొట్టుకొనుచుంటిని.

కపట—ఈ వేదాంతవిచారణలు నాకు రుచింపవు. ఏమోయీ దైవికరావు! నీ వూరకుండు వేల?

దైవిక—దేశహితార్థమై మన విధాయకధర్మముల ననుసరించుట యం దింత చర్చయేల?

అహం—అటులైనచో మనము స్థాపించిన యీ స్వరాజ్యసంఘ కార్యములను దేశాభివృద్ధికై నిర్వర్తించుటయందు మీ రిరువురును నాకుఁ జెఱియొక భుజముగ నుండుట కంగీకరింతురా?

కపట—అందుల కేల సందేహింపవలయును? నాకుఁ గుడిభుజమ వీవు. నీకుఁ గుడిభుజమును నేను. మన యిరువురకును రెండవభుజ మీ బ్రాహ్మసామాజికుఁడు.

అహం—అటులైనచో రెండు, నడుములు కట్టుఁడు. కార్యదీక్షనుబూని యిందుల కవసరమగు పనుల కుపక్రమింపుడు. మనసందేశము నీ విధముగ బోధింప మనుష్యుల నియమింపుడు.

సీ॥ హితులార! స్వారాజ్య మతులార! సద్ధర్మ
విదులార! సదమలహృదయులార!

భారతసుతులార! భ్రాతృబృందములార!
శాస్త్రకోవిదులార! సరసులార!
స్వార్థంబు ద్యజియించి స్వాతంత్ర్యపదవికై
సర్వంబు నిడుకల్పతరువులార!
స్వదేశమునకు నై స్వశరీర మియ్యంగ
వెనుదీయనట్టి యో వీరులార!
గీ॥ శుద్ధఖద్దరువ్రతమును నుద్ధరింపుఁ
డయ్య! యస్పృశ్యతను వీడుఁ డయ్య! మీరు
హిందుముస్లిము లైక్యంబునందు మనసు
నిల్పి జాతీయవిద్యను నెఱపుఁడయ్య!

కపట—ధనము లేకుండ నీ కలియుగమున నే మహాకార్యమును జేయనొల్లదు. అట్టిధనమును సమకూర్చుటకు వలయుఁ బ్రయత్నములను సత్వరమునఁ జేయనగును.

సీ॥ పట్నంబులకుఁ బోయి పల్లెలకునుఁ బోయి
పెద్దల నెల్లర దిద్దుఁడయ్య!
ప్లీడర్లతోనుజి లీడర్లతోడను
వాదంబు లేకుండఁ బల్కుఁడయ్య!
వర్తకవరులకు వాక్చాతురిమఁ జూపి
విరివిగాఁ గానుక ల్వేఁడుఁడయ్య!
స్వార్థత్యాగులమంచు సరళసంభాషల
సందర్భరీతిగా సలుపుఁడయ్య!
గీ॥ ఇచ్చుచోటను మంచిగాఁ బుచ్చుకొనుఁడు!
లేనిచోటను బాగంచు లేచిరండు
తగవులకుమాత్ర మెప్పుడు దిగకుఁడయ్య!
పొగడుఁ డెల్లర నొకరీతిఁ బొంగునట్లు
మంత్ర రహస్యమిదియ! యేమరకుఁడయ్య!

మన భారతవర్షమంతటను ప్రచారము సల్పి మన యుద్యమమును జయప్రద మొనర్ప జేయుటకు వలయుసామగ్రి

యంతయు మనల నిదివరకే యాశ్రయించి యున్నది. కరటక శాస్త్రి హరికథలను జెప్పియు, వందేమాతరాది కీర్తనలను బాడియు, జనాకర్షణ నొనర్చి ధనము సేకరింపఁగలఁడు. మన దమనకపంతులు గంభీరోపన్యాసముల నిచ్చి జనుల కందరకును ఆవేశము కలుగునట్లు చేయగలడు. మన దంభ సంస్కారరావు దేవాలయములపై దండెత్తగలఁడు. ఇఁక ప్రకటనల రాయఁడో—దేశ మంతటను మన పసిమీఁదనే పనిలేని మంగలివలె దిరుగఁగలడు. ఎచ్చటకు బోయినను, యెవ రేమనినను, యెవ రేమనుకొనినను, యెవరు తిట్టినను, యెవరు కొట్టినను, యెవరు మననాయకుల నడతను ఖండించినను, యెవరు మనల దుష్టులన్నను, మోసగాండ్రన్నను, అక్రమవర్తనులన్నను, అవినీతిపరులన్నను, బెడచెవిని బెట్టి, భల్లూకపుపట్టుబట్టి ధనమును గూర్చును. కుబ్జరాజకీయవేత్తయు యథాశక్తి దన యుడుతాభక్తిని జూపగలఁడు. మనము మునిమ్రుచ్చులరాయని మఱచి పోఁదగదు. ఎంగిలివిస్తళ్ళను బారవేయుచోఁ గుక్కల కేమి తక్కువ? అద్వైతమూర్తి సంగతి చెప్పనే యక్కరలేదు.

(అందరును నిష్క్రమింతురు)

---

ప్రథమాంకము : ద్వితీయరంగము.

రంగము : గృహము;

[ప్రవేశము: కపటమహాశయుఁడు]

కప—(స్వగతము) ఏమిది! మనుష్యస్వభావ మెట్లు మార్పు నందుచుండును! సన్మార్గులు దుర్మార్గులుగను, దుర్మార్గులు సన్మార్గులుగను గాలానుసరణముగ మారుచుందురు. ధనాశ మనుష్యు నెట్టిపనులకైనను జేయించునుగదా! ప్రజాధనము మన చేతులమీఁదుగఁ బ్రవహించుచుండ మనోవికారములు గలుగుటయం దాశ్చర్య మేమున్నది! భారతదేశము నంతయు

నే స్వర్గలోకముగనో మార్పు నందజేతుమని యాసఁగొలిపి ధనమును బోగుచేసితిమి. ఈ ధనము నేమి చేయుటకును దోచకున్నది; ఏమిచేసినను మనలను బ్రశ్నించు వాఁడెవఁడు?

అహంభావరావు నన్నివిధములచేత నీ ద్రవ్యము నంట వద్దన్నను మానకున్నాఁడు. నేను మాత్ర మెందులకీ శర్కరను గొంచెము రుచిచూడ రాదు! దైవికరావున కిద్దియో యొక విధముగ ముట్టచెప్పుచునే యుంటిమి. ఇట్టిసమయమున లౌకికవృత్తి నవలంబింపవలయును. కాని కేవలము బుద్ధి జాడ్యజనితోన్మాదుఁడగు శ్రోత్రియుని వలె మెలఁగరాదు.

గీ॥ ఒకనితోడను భాషింతు నొక్క రీతిఁ
దద్విషయమునె యొరునితోఁ దంత్రముగను
బలుకుదును; యిందు నిజ మేదొ తెలియరాదు
రాచకార్యంబు ఫణితియు రంజిలంగ.

ఇప్పుడుగదా నేను ధన్యుఁడనైతిని! స్వరాజ్యసంఘ మెంత జయప్రదముగఁ బనిచేయుచున్నది! మన మెచ్చటికిఁ బోయిన నచ్చట మన కర్ఘ్యపాద్యము లీయవలసినదే! అహంభావరావు తనపాత్రము నెంతచక్కగ నిర్వర్తించుచున్నాఁడు! ఆత్మసమర్పణముయొక్క ఆడంబరక్రమము నెంతచక్కగ నడుపుచున్నాఁడు! కేవలము సౌశీల్యతయొక్క అవతార స్వరూపమే! కొంచెము జాగ్రతతోఁ బనిచేసిన నీ వెఱ్ఱిప్రపంచము నంతను నెట్లు మోసగింపవచ్చును! ఎక్కడ జూచినను మనశిష్యులే. ఇప్పుడు లాయర్లు, డిస్ట్రిక్టుమ్యునిసిఫలు, డెప్యూటీ కలెక్టర్లు, కలెక్టరులు, పి. డబ్లు.డి. ఆఫీసర్లు, వర్తకరాజులు - అందరును మనబృందమునకు స్నేహితులే. దేశము నంతయు మనపిడికిలిలోఁ బట్టియున్నా మనియే చెప్పవచ్చును. ఇదియే జీవితమునందలి మంచితరుణము. ఈ తరుణప్రభావ మెట్టిదనిన—

గీ॥ తరుణ సంప్రాప్తసమయంబుఁ దగఁ దెలిసి
పురుషుఁడును దాఁ బ్రయత్నంబుఁ బూని మదిని
జీవితత్యాగసంగ్రామశీవిఁ గాంచ
వలయు; మఱియు నా తరుణమున్ వాసియున్న
జన్మ మంతయు వెత లగు జగము నందు.

ఇట్టి తరుణమును బ్రయోజనపరచుట చేతనే శ్రీరాముఁడు సుగ్రీవాదుల సహాయమును బడసి రావణుని మట్టడగించి సీతను మరలఁ గైకొనఁ గలిగెను. పాండవులును దరుణానుకూలముగ నా శ్రీకృష్ణు నాశ్రయించి కురుక్షేత్ర సంగ్రామమునఁ గౌరవుల నోడింపఁ గల్గిరి. మొన్న మొన్నటి యైరోపా సంగ్రామంబున మిత్రవర్గమువారు తరుణస్ఫూర్తిగ నమెరికాసహాయమును గొనుట మూలముననే గదా దిగ్విజయము నందఁ గల్గిరి!

వినాయకమూర్తికిఁ జికిత్స జేసినందుల కొక్కదెబ్బను వేయిన్నూటపదారుల గడించితిని. ఆతని శరీరం బప్పుడే పంచభూతముల పాలయ్యెను. అయినను మన కేమి? మన సొమ్ము మనకు ముట్టినది. పట్నములోని భాగ్యవంతు లందరును మన చేతులలోఁ బ్రాణములు విడువవలసినదే. భిషక్కు యొక్క వృత్తియే గదా భేషజము! ఈ భేషజకారణమున నితరవ్యవహారము లన్నియుఁ గూడ మన చేతులలోనికే వచ్చుచుండును. ఈ పట్టణమున నీసమయమున నాకుండిన పలుకుబడి యేరి కున్నది! నామాట కెదురు చెప్పినప్పటి కావైశ్య యువకునకుఁ జెంపదెబ్బ నిచ్చితిని. నన్నెవడడ్డు పెట్ట గలిగెను! ఆపిరికి లాయరునకుఁ గోటుజేబులో రాజద్రోహపు లేఖను రహస్యముగఁ జొప్పించి మఱునాఁడు వాని గజగజ లాడునట్లు చేసితిని. నాయాందోళన కెదురు వల్కిన వార్తాపత్రికారాజమున కాకాశ రామన్న లేఖను బంపి గర్వ మడంచితిని. నన్ను నిర్లక్ష్యపెట్టిన యొకస్నేహితుని గూర్చి యాతని

పై నింకొక యాకాశ రామన్న లేఖను వ్రాయించి యాతని వ్యవహారము నంతయును దలక్రిందు జేసితిని. ఒక మరణశాసనమునందు వైద్యభిక్షను బెట్టి కుటుంబమును నిలిపితిని. ఈ సందర్భమున నాపేరట సహస్రనామపూజ జరిగెను. ఒక ప్రాణమిత్రుని బంధుమిత్రుఁడు గణికకిచ్చిన చంద్రహారమును మూడునిమిషములలో నాస్త్రీని మాయచేసి తీసికొని వచ్చితిని. నరసయ్యను ఖద్దరుషాపు బెట్టుమని ప్రోత్సాహపరచి యాతడు తోకజాడించి నంతట నాకసూయ గలిగి యానిలయముననే రెండవప్రక్క నింకొక ఖద్దరుషాపును నెలకొల్పి యాతని భరతమును బట్టించితిని. నన్ను నమ్మి తన ప్రాణముల నాపిడికిలికి నర్పించిన లక్షాధికారిని భిక్షాధికారిగ జేసితిని. నారాయణమూర్తి యెంతటి సమర్థుఁడైనను యెంతటి సత్యవంతుఁడైనను ఆతఁడు నా నడతను విమర్శించినంతనే తనపనికి రాజీనామా నియ్యనంతవరకు నాతనికి నేను గలుగ జేసిన వేడిమి యింతింత యని చెప్ప నలవిగాదు.

ఇట్టిపనుల నెవడు జేయగలడు? గుండెనిబ్బరము గావలయు. గ్రహములు సరిగా నుండువరకును యిట్టిపను లెన్ని జేసినను సాగుచుండును. గౌరవహీన జీవితమును గడపుచున్నను బేరుప్రతిష్ఠలు లేకుండగ నేమూలనో బడియుండుట కంటె నెట్టి దుర్మార్గముల జేయుచున్నను మనపేరుల నలువుర నోళ్లలోఁ జెప్పుకొనుట మూలమునఁ గొంతప్రతిష్ఠకుఁ గారణముగ నుండును. దయ్యాలపో తనిపించుకున్నను గొంత గౌరవముగ నుండును.

గీ॥ స్వర్గమందున దాస్యంబు • నలుపు కంటె
నరకమందున రాజ్యంబు • నెఱపుచుంట
మేలు గాదొక్కొ మదినెంత • మించి చూడ
యముడు యముఁ డన్న నెవ్వడు • యడలకుండు!

(ఆశ్చర్యమును సూచింపుచు) అహహో! ఏమి! ఈ దృశ్యము! ఆపేటికనున్న ప్రేతము దానంతట నదియే మూతను విదలించి పైకి లేచుచున్నది. ఏమి చిత్రము! (బిగ్గరగా) ఓ మృతకళేబరమా! - కాదు కాదు - ఓభూతమా! నీ వెవ్వండవు? నీరాకకుఁ గతం బెయ్యది?

భూతము— నే నొకానొకప్పు డమెరికా రాజ్యాంగ యంత్రమును నడపిన అబ్రహాం లింకన్ యొక్క భూతమును. నే నీ క్రింది సందేశమును నీ కొసంగి పోవచ్చితిని.

గీ॥ అంద రొకతరి మోసంబు ♦ నందవచ్చు
కొంద రెల్లెడ మోసంబు ♦ నందవచ్చు
అందరెల్లెడ మోసంబు ♦ నందఁబోరు;
సత్య మిది యంచు దెలియు మో ♦ సత్యదూర!

కపట—హా! హా! యనుచుఁ గ్రిందఁ బడును. (యవనిక జారును.)

---

ప్రథమాంకము : తృతీయరంగము.

[రంగము: వనము; ప్రవేశము: రామదాసు.]

రామదాసు—

[పాట: భూపాలరాగము: రూపకతాళము.]

తెల్లవారవచ్చె - తెలివొందె దేశాలు - తల్లి భారతమాత -
తల్లడిల్లెదు మదిని-తమ్ముడా - లేరా॥

1. నిద్రజెందెడి చీనా - నిలువున లేచెను - భద్రత గనియెడు
భళిరే జాపా నదిగో - లేరా ॥ తెల్ల॥

2. తుర్కీసామ్రాజ్యము - తుద కందె సౌఖ్యము - ఇటలీవాసులు
యిలను - యెన్నిక నందిరి - లేరా ॥ తెల్ల॥

3. అల్లరులకు నిల్లు - యైనట్టి ఆఫ్ఘనులు - ఆశీస్సు లందెడు -
లేరా ॥ తెల్ల॥

4. హాహాహా హా యనుచు - నఖిలసంపదలతో - దులదూగు
యమెరికా - యదుగో - లేరా ॥ తెల్ల॥

5. ఎవరి కెన్నడుగాని - వెరువని యింగ్లాండు - కార్మికకలతల - కాటపట్టయ్యెడు - లేరా ॥తెల్ల॥

6. తాతా దాదాభాయి - తండ్రితిలకు మెపుడో - తరలిపోయిరి లేరు - త్వరగాను లేరా ॥తెల్ల॥

7. గాంధీమాహాత్ముడు - గని చాలాకష్టముల్ - కడుబడలి యున్నాడు - లేరా ॥తెల్ల॥

8. కపటంపు భర్తుడు - కడుసందడిని జేసి - కల్గిన దంతయు - గాజేయు నున్నాడు - లేరా ॥తెల్ల॥

భారతపుత్రా! ఈ స్వరాజ్యాందోళన మేల! ఈ సహాయ నిరాకరణ మేల! లాటీదెబ్బ లేల! ఈ కారాగారనివాసము లేల! భూలోకంబున సకలవిధఫలవృక్షసమన్వితమగు నీ భారత దేశమున నీకు పిడికె డన్నమునకు లోటు కలిగెనా? ఇంక మీదట భారతీయు లందరును నొకేసారిగఁ దపస్సునకుఁ గడంగుడు! తపస్సుమూలమున సాధింపజాలని కార్యమేదియు లేదు. తపస్సుచే స్వర్గపదవినే సంపాదించుచుండ నీ భూలోకసౌఖ్యముల నేల సందగాదు! నాఁడు తపోబలసహాయమున విశ్వామిత్రమహర్షి త్రిశంకుస్వర్గమును నిర్మించియుండ లేదా? నామత మియ్యది.

"పరమాత్మా! శిర సుండ నేమిటికి స♦ల్పం బూజ మోకాలికిన్! మొర లాలించు మహాప్రభుండవు జగ♦త్పూర్ణుండ వీ వుండగాఁ బరుఁ బ్రార్థింపగ నేల యక్కటల దీ♦ర్బ్యన్! నిన్ను వేడ న్జరా చరము లాన్యయపడుం దమంత భవదాజ్ఞన్ భక్తచింతామణీ!"

---

ప్రథమాంకము: చతుర్థరంగము.

[రంగము: సబర్మతీయాశ్రమము : మహాత్మాగాంధీ మంచముపైఁ బరుండియుండును.]

గాంధి—(నేత్రముల నలుపుకొనుచు లేచి కూర్చుని)

శ్లో॥ రఘుపతిరాఘవ రాజారాం
పతితపావన సీతారాం
సుందరమాధవ మేఘశ్యాం
గంగాతులసీ సాలిగ్రాం.

ఏమి! ఈ సృష్టిచిత్రము !

గీ॥ చంద్రతారార్కములగ గ్రహ♦జాల మెల్ల
ధూమ కేతువులును వెంటఁ♦దులను దూగి
సృష్టిసంచారమును సదా ♦ నలుపుచుండ
రమ్యతను జూప నడుగో రా♦రాజు తనదు
నటనమహిమను బ్రహ్మాండ♦నాటకప్ర
దర్శనము నిడు బల్యాంతర్♦ధారుఁ డనఁగ.

(ప్రవేశము: భారతమాత)

(సాశ్చర్యముగ) ఇది యేమి! భారతమాతయే! (సాష్టాంగ మొనర్చి) అమ్మా! భారతమాతా! ఏల నీ దుఃఖము ?

భారత—(కన్నుల దుడిచికొనుచు) నీ స్వరాజ్యోద్యమ మింతవఱకేల జయప్రదము గాకుండెనో నీవు దెలిసికొంటివా?

గాంధి—లేదు తల్లీ! అయ్యది యెందువలన? నావంటి మానవమాత్రులకిది యంతయు నగోచరముగ నున్నది.

భారత—స్వార్థయోగులును, గర్వప్రమత్తులును, ధనమదాంధులును, దమదుష్టతను బూర్తిగ నెఱపుచు నీయుద్యమమునందు నియమితులై యుండువఱకును భారతవర్షమునకు నీవు స్వరాజ్యము నందఁజేయఁ జాలవు. అట్టివారలఁ దెలిసియు వారల నదలింపకుండుటచే నీవును దోషపరివృతుఁడ వగుచున్నావు.

గాంధి—ఇట్టి గర్వంపు వ్రాతల వ్రాయువాని నొకతరి నేను స్వయముగనే వారించి యుంటిని. నెహ్రూ పండితుఁడు గూడ నాతో ముచ్చటించి యుండెను. అవ్వాని నొకతరి నాయనయు మందలించి యుండెను.

భారత—వానిని నీవు దండించి యుంటివా?

గాంధి—లేదు మాతా!

భారత—నీభారత సోదరునకి సద్బుద్ధులఁ జెప్ప నీ విధికృతధర్మముగా దనుకొన్నచో నీదేశమును బరిపాలించుచున్న విదేశీయునికి నీ రాజనీతుల భోధింప నీకు హక్కెట్లు గలుగఁ గలదు?

గాంధి—అవును తల్లీ! నిజమే. ఏతద్విషయము నిప్పుడే విచారించెదను.

భారత—సంతోషము. నామనోరథ మెద్దియో దెల్పెదను వినుము.

సీ॥ భరతవర్షమె మహా♦వైకుంఠమగు నాకు
భారతజలమె ది♦వ్యామృతంబు
భరతవాయువె నాకుఁ ♦ బ్రాణవాయువు యగు
భారతాభ్యుదయంబె ♦ బాపుఁ జింత
అద్రిరాజయు మహా♦రౌద్రమూర్తిని బోలి
బొల్పారు మచ్ఛిరో♦భూషణముగ
గంగాదినదములు ♦ శృంగారతను బూని
నడయాఁడు మద్రక్త♦నాళములుగ
రామాయణంబగు ♦ రమ్యగానము నాకు
గీతయు నిడు నాకుఁ ♦ దత్వబోధ
భారతం బది వేద♦పదము నా కగు మఱి
భగవంతు బోధించు ♦ భాగవతము

గీ॥ "అట్టిదేశంబు నాది! నా ♦ యదియె! నాదె!"
యనుచు ననుకొంచు నానంద♦యుతులవార్ధి
నెవఁడు దేలుచు మున్గుచు ♦ నీదుచుండొ
వాఁడె నా నిజపుత్త్రుఁడై ♦ వఱలుచుండు.

గాంధి—నీవు దెల్పియున్న దుష్టమతులలో నొక్కని వర్ణింపుము తల్లీ!

భారత—

సీ॥ దేశంపు ధనమంచు • లేశమ్ము దలవక
నేర్పుగా వెనువెన్కఁ • జేర్పువాఁడు
దేశభక్తుఁడ నంచు • దీనులౌ జనులపై
వాగ్ధాటి మెరపించి • వదరువాఁడు
ఖద్దరు భుజమూని • "ఖద్దరో" యంచును
సందడిఁ బెనువీధి • సలుపువాఁడు
తన పేరు ప్రఖ్యాతి • తగ దేశ మంతటఁ
బారంగఁ దహతహ•పడెడువాఁడు

గీ॥ ధనమె వీనికి నిజమగు • దైవ మగుచు
వెలుఁగ జాలడు వీఁడిహ•పరములకును
యిట్టివానిని గూర్చిన • యిడుమ లెన్నొ
గలవు నీకవి దెలియవు • గాంధిపుత్రి!

దేశభక్తాగ్రేసరా! భారతవర్షము నీ దుష్ట బాధలనుండి దీర్ప నా శ్రీమహావిష్ణుతో మొరపెట్టుకొని యుంటిని. ఆ దివ్యమంగళమూర్తి — యీ కలియుగమున నీసమయమునఁ బ్రజాశక్తి విశేషముగఁ బనిచేయుగల దనియు, అట్టి ప్రజాశక్తిని గల్పింప వాఙ్మయప్రచారమే యాధారమనియు, అందులకగు నవలలు, నాటకములు వ్రాయఁ బ్రయత్నము లప్పుడే జరుగుచున్న వనియు, నేనికఁ గుందనక్కర లేదనియుఁ, జెప్పి నన్నోదార్చి పంపెను; ఇట్టి కపటదేశభక్తులలో రారా జన దగు నొకఁ డొడలు దెలియక నొక కవిసింహముపై నుఱుక నా సింహమె వానిఁ బట్టి హతమార్చు ననియు నాతో సెల విచ్చి యున్నాడు.

గాంధి—అది యెట్లు?

భారత—ఆమహావిష్ణువే కవిశక్తుల నిట్లు వర్ణించియుండెను.

సీ॥ కవిరాజు రాజ్య మా ♦ కటకటంబునకు నైన
దారి గానదు సుమ్ము ♦ దాడి వెడల
కవిరాజు హృదయ మా ♦ కనరాని వనసీమఁ
గడుశోభతోఁ గూడి ♦ క్రాలు చుండు
కవిరాజు గాన మా ♦ రవితారకంబుగఁ
దాండవమాడు భూ♦తలము నిండి
కవిరాజు శాప మా ♦ కడువింత బాణమై
గురిదప్పకుండఁ ద♦గులుచు నుండు

గీ॥ నట్టి కవిరాజు దూషించి♦నట్టివాఁడు
యట్టి కవిరాజు మోసించి ♦ నట్టివాఁడు
యట్టి కవిరాజు హింసించి♦నట్టివాఁడు
వేధ జెందడె దన్మూర్తి♦క్రోధజ్వాల.

మరియు నా దేవదేవుఁ డిట్లు వాక్రుచ్చెను.

గీ॥ ఎవని కెగ్గును సేయంగ ♦ నవనియందుఁ
గపటభక్తుండు దలపెనఁ ♦ గాలఁదీసి
రాచుకొనియెనో వానినె ♦ రక్షఁగోరు
నంతదాకను జన ద య్య ♦ నంతశక్తి.

అనంతర మా యనంతదయామయుండగు సర్వేశ్వరుఁడు కపటదేశభక్తుని నిజదేశభక్తునిగ ద్రిప్పుదు ననియు వానికి పట్టాభిషేకోత్సవము జరుపవలయు ననియు నాజ్ఞాపించి యున్నాడు.

గాంధి—ఆహా! ఆ దివ్యమంగళవిగ్రహుని దయాంతఃకరణల వర్ణింప నెవరి తరము!

భారత—గాంధిపుత్రా! నేఁ బోయివచ్చెద. నీకు విజయ మగుఁగాక!

(భారతమాత నిష్క్రమించును)

గాంధి—(తనలో)

గీ॥ ఎట్టి పరిశుద్ధమనసుతో ♦ నెద్ది సేయు
నేదియో యొకలోపంబె ♦ యెప్పుడౌదవు
నరునకును బూర్ణజ్ఞానంబు ♦ గొఱతవడుట;
అట్టి సర్వజ్ఞ తా యీశ్వ♦రాజ్ఞ నుండు.

(యవనిక జారును)

---

ప్రథమాంకము : పంచమరంగము.

[రంగము : గృహము; కపటమహాశయుండు రాటమును ద్రిప్పుచుండును]

(ప్రవేశము : రామదాసు)

[పాట: సావేరిరాగము - త్రిపుటతాళము.]

రామ—

రాటంపుగానము - రమ్యతయును విన - రండు - సుజనులార॥

1. చక్రము - యిది యేమి - వక్రత లేకయు - విక్రమలీలను - దెచ్చు సౌభాగ్యము - యించును శాసించె - నల గాంధి మహారాజు - యీ ॥రాటంపు॥

2. అగ్రమౌ - కన్యాకు - మారి నుండియు నా - హిమవంతు శిఖరాగ్ర - మొక్కరీతిని - మ్రోగు - యీ ॥రాటంపు॥

3. భారతభూమిని - బంధురమైనట్టి - యంధకారము బాప - గాంధిమహాత్ముడు - గని పెట్టినట్టియు - మధురగానము - యిది - యీ ॥రాటంపు॥

కపట—ఆహా! ఈ రాటముతో నూలువడకినపిమ్మట నాయొక్క దేశభక్తి నధిక్షేపించు వాడెవడు! మనకు లాభకరముగ నుండు నంతవరకు సత్ప్రవర్తనమే యవలంబింప నగుననియు యే నిమిషమునం గపటప్రవర్తనము మనకు లాభదాయక ముగ నుండునో యానిమిషముననే నిరాక్షేపణముగ మోసము నలుప నగుననియు - కీర్తిశేషులగు జర్మన్ చక్రవర్తి

యెంతటి ఫ్రెడరిక్ మహామహుఁడు జెప్పుచున్నాఁడు. ఇఁక సృష్టియం దెట్లున్నదో చూడుఁడు!

గీ॥ పికము గాకంబు గూటను ♦ బెట్టి గ్రుడ్ల
మాయచేతను బొదుగుట ♦ మానె నెపుడు!
బకము ధ్యానంబు నెపమున ♦ భక్ష్యములను
బడయు టే నాఁడు గూడని ♦ బాపమనియె!
మానవుఁడు యట్లె సల్పంగ ♦ మాయకృతుల
బ్రకృతొసఁగెడి దృష్టాంత ♦ పథము లివియె.

[ప్రవేశము:- అహంభావరావు, దైవికరావు, యథార్థశాస్త్రి]

అహం——మిత్రమా! కపటమహాశయా! ప్రస్తుతదేశస్థితియం దెందరు యువకులు కారాగృహవాసము చేయుచున్నారు! ప్రతి మానవునియొక్క హృదయాంతరాళమును దఱచుఁ గురుక్షేత్రసంగ్రామ సంఘట్టనలకు స్థానమే గదా! ఆనంద మనుకొనిన యానందము; దుఃఖ మనుకొనిన దుఃఖము. ఈ మాయాప్రపంచమునం దెందరు లోకకళ్యాణమును గూర్చి యాలకించుచున్నారు! సుఖదుఃఖములకు మనస్సే గదా ప్రధానము. ఎట్లన——

గీ॥ రాలగోడలు బందిగ ♦ శాల యగునె!
ఇనుపకంబాలు పంజరం ♦ బనఁగ నగునొ!
మనసె స్వర్గంబు నరకమో ♦ యనఁగ సేయు;
నరకముఁ యట్లె స్వర్గమా ♦ నరుని మదికి
నిజము గన బంధమోక్ష ని ♦ ర్ణీత మనసె.

యథార్థ——అహంభావరావూ! మనుష్యునియొక్క నీతిబోధలకును దదనుచరణములకును యెంత లెంతటి భేదము లుండగలవో దెల్పుటకు నీ స్వచరిత్రమే గొప్ప యుదాహరణముగఁ బరిణమించఁగలదు.

కపట——ఈ శుష్క నీతి బోధనముల వలన లాభమేమి? మనము దిన వలె. మనబిడ్డలకుఁ గొన్నితరములకు సరిపడునట్లు ధన

మును సంపాదించి యిచ్చి చావవలె. ఈవిషయమును జ్ఞప్తి యందుంచుకొని యెన్ని నాటకముల నైనను బ్రదర్శింప జేయుడు. దైవికరావూ! నీ యభిప్రాయమేమి?

దైవిక—అభిప్రాయములతోఁ బనియేమి? జీవితమునందలి జయాపజయములు దైవాధీనములు గదా!

గీ॥ దైవబల మింత లేక నీ ♦ జీవితోగ్ర
సంగరంబున మనుజుండు ♦ జయము గనునె!
నావ కెదురైనచో గాలి ♦ నరుడు దానిఁ
ద్రిప్పఁగల్గునె సుంతైనఁ ♦ దెడ్డ బలిమి!

కపట—(తనలో) ఓహో! నామిత్రు లిరువురకును నప్పుడప్పుడు గొంచెము మనస్సాక్షి సంబంధములగు నభ్యంతరములు గలుగుచుండును. వీరల నిరువురను సందర్భోచితముగ ముందు వెనుకలకు లాగుచుండవలయును. ఇంతియే దీనిరహస్యము. సామాన్యమానవుల కుండెడి దుర్బలదోషములు వీరల యందును లేకుండ నుండ లేదు.

యథార్థ—కపటయ్యగా రెద్దియో దీర్ఘాలోచన జేయుచున్నట్లున్నది.

కపట—మ తేమున్నది! స్వరాజ్యాందోళనహితములగు స్వప్నలయొక్క విజయాపేక్ష యే గదా మన యందర మనములను బాధించుచున్నది!

యథార్థ—తమపట్టుదలయే విజయలక్ష్మిని జేపట్టఁ గలదు.

కపట—అట్లనుకొనఁదగదు. అనేక అంతరాయములు కలిగినను గలుగవచ్చును.

[యవనిక జారును]

(ప్రథమాంకము సమాప్తము)

# కపటదేశభక్త పట్టాభిషేకము.

## ద్వితీయాంకము

### ప్రథమ రంగము.

[రంగము: గృహము: ప్రవేశము:- యథార్థశాస్త్రి, రామదాసు]

యథార్థ—దాస్‌జీ! కర్జను ప్రభువు బంగాళావిభజనను గావించినప్పటి నుండియు దేశ మెట్లు మేల్కొనినది! మన కరటకశాస్త్రి కూడ గుండె లదరున ట్లుపన్యసించుచున్నాడు. కపట మహాశయుని గూర్చి చెప్పనక్కరయే లేదు. దైవికరావు వ్రాతకోతల యందుఁ బెట్టిన పేరు దేగదా! అహంభావరావు బృందమున కంతకును గీర్తిపతాకమే! ఆతని యాత్మ సమర్పణ మెట్లబద్ధ ప్రకటనల నందుచున్నది! హృద్బంధుమరణసమయమున గూడ నాతను దేశమునకే పాటుపడుచున్నట్లు వార్తాపత్రికలయం దెట్లసత్యములను వ్రాయుచున్నారు! ఈతని యశోగానము లీభూలోకమునుండి నాగలోకమునకును విష్ణులోకమునకును గూడ నొకేరీతిగ వ్యాప్తినందియున్నవి. ఔరా! ఇట్టి బూటకపు ప్రకటనల చేతనే ప్రజాభిప్రాయమును గల్పింపవచ్చును. విషవృక్షమైనను బాగుగఁ బాదుకొనిన పిమ్మట నదియే వృద్ధినందుచుండును. అట్లే మూఢజనాభిప్రాయము దోషపంకిలితమైనను నిరాటంకముగ బ్రవృద్ధినందుచునే యుండును. నవీన ప్రకటన

ముల యొక్క బలసామర్థ్య మిదియే గదా! ఇదియు నొక గ్రాహ్యా యోగ్యంబగు నవనాగరక రహస్యమే.

ఏదియో యొకనిధి యని పేరుబెట్టుకొని సొమ్ము వసూలు చేయుటయం దొక రహస్య మున్నది. విజ్ఞాపనపత్రము నందు గ్రామము నందలి గాని, పట్నము నందలిగాని, దేశమునందలి గాని, పెద్దల యామోదమును వడసినట్లు సూచించుటకుగాను, వారల సంతకముల దీసికొని వారివారి నామములతో వేలాన వేల కరపత్రములను ముద్రింపించి, వార్తాపత్రికల యందును బ్రకటించుచు, సంవత్సరమున కొకతూరిఁ బెద్దరిపోర్టును వెలువరచుచు, అందం దా దానకర్తల నామముల ముద్రింపించి చాటించుచు, నూరూర నేజంట్లను బంపవలయును. ప్రతి మానవునకును దనపేరు నచ్చులోఁ జూచుకొనుటయందలి యానందము వర్ణనాతీతము. మనుజునియొక్క యీ బుద్ధిహీనతను గనిపెట్టి కొంతలాభమును బొందవచ్చును. సుబ్బయ్య పేరును జూచి వెంకయ్యయు, వెంకయ్య పేరును జూచి రామయ్యయు, రామయ్య పేరును జూచి నాగయ్యయు, మీ మీ యుద్యమము లకు జందాదారులగుచుఁ ద్రుణమునో పణమునో మీకు ముట్ట జెప్పుచుందురు. ఈసొమ్ము వసూళ్ళకు మోటార్లమీద పోయి నచో కనకవర్షమే గురియును.

దేశాభివృద్ధి మిషపైఁ గూర్చిన ధనమును మహనీయు లెట్లు వినియోగింపఁ జూచుచున్నారు! ఇట్టిధనమును జలప్రాయము గ వ్యయపరచుట కెవ్వఁడును వెనుదీయకున్నాడు.

సీ॥ దేశాభిమానంబు ♦ దేశంబు వెదజల్ల
మోటారు వలెనంచు ♦ మ్రోగు నొకఁడు
తిలకయ్యఫండుకు ♦ దీవ్రంబుగాఁ గూర్చ
మోటారు దెమ్మంచు మూల్గు నొకఁడు
గాంధయ్యనిధికిని ♦ గావలె మోటారు
లేకున్న సున్నంచు ♦ లేచు నొకఁడు

ప్రాపగేండావర్కు ♦ ప్రాపరుగాఁ జేయ
నెసిసరీ కారంచు ♦ నీల్గు నొకఁడు
గీ॥ ఇట్లు దేశంపుధనమును ♦ గోట్ల కొలది
గూర్చి వెచ్చింపఁ జూడంగఁ ♦ గుచితదేశ
భక్తుఁ డూరకుండునె దాను ♦ భద్రపడక
దీప ముండంగఁ జకసేయఁ ♦ దెలియ డొక్క!

రామ—శాస్త్రిగారూ! ఓట్ల గడబిడ కూడా చాలా యెక్కువగా నున్నదండీ! ఇందుకొరకు యిదివరకు వందలు వేలు మాత్రమే వ్యయపరచుచుండిరి. ఇప్పుడు యీఖర్చు లక్షలలోనికి దిగినది; అప్పులపాలు కూడ నగుచున్నారు.

సీ॥ స్వారాజ్యపార్టీకి ♦ స్వాగతం బిడె యంచు
కారుపై నొక్కఁడు ♦ యూరఁ దిరుగు
నోచేంజరును నేను ♦ నువ్వేడ నేనేడ
బొమ్మంచు నొకయయ్య ♦ పొగలువడలు
కాంగ్రెసాభ్యర్థికిఁ ♦ గక్కుండు వోటంచు
బ్యాండుతో నొక్కఁడు ♦ కొండు దిరుగు
ఇండిపెండెంటును ♦ యిటు నన్ను నెన్నుకొం
డోహయా యటం చొకఁ ♦ డోండ్రి పెట్టు
జస్టిసువార్కిత్తు ♦ జమ్మంచు స్వర్గమ్ము
దేఖో తమాషంచుఁ ♦ దేన్చు నొకఁడు
గీ॥ యిట్లు యోట్లకై జను లహో ♦ కోట్ల కొలది
పాట్లు పడుచును బోరంగఁ ♦ గాట్లకుక్క
లో మఱి బోట్లగాడ్లో యనఁగ ♦ నొప్పి తిరుఁగ
భరతవర్షంబునకు నగు ♦ బాట్లు గాదె!

నా మొదలంతయు నగ్నియంటుకొనిన ట్లున్నది. ఇట్టి దుష్టుల చరిత్రములఁ బత్రికలకు వ్రాసిన మాన పత్రికాధిపతులు ప్రకటింపరు. ఇదంతయు నొక్కటే యల్లిక. ఒక బూటకపు

భక్తుని జూచిన నింకొక బూటకపు భక్తుని కపరిమితమగు భయము.

యధార్థ—ఒక్క ఆంగ్లోయిండియనుఁడు రవ్వంత దుర్మార్గ మొఁనర్చిన మన వార్తాపత్రికలు గోలపెట్టును. మనవాఁడే యట్టి యకార్యమును జేసినచో మన మెంత గోలపెట్టినను యెవఁడును విని పించుకొనువాఁడే లేడు. కాలమా! నీశృంఖలనములకు బందిగుల మై యుంటిమి. ఈభారతదేశమున కెప్పుడు మంచికాలము సంప్రాప్తమగునో గదా! రామ రామా!

గీ॥ ఇట్టివారలు యోధులై ♦ యిలనువెలయ
నెట్లు స్వరాజ్య సంగ్రామ ♦ మేర్చు జయము!
యంచు నొకఁడైన మదిని దా ♦ నెంచరాడు
చిత్రములకెల్లఁ జిత్రమా ♦ చిత్ర మిదియె.

---

## ద్వితీయాంకము - ద్వితీయ రంగము.

[రంగము: గృహము; ప్రవేశము: కపట మహాశయుఁడు, కుబ్జ రాజకీయశిష్యుఁడు]

కుబ్జ—మహానుభావా!

గీ॥ ఇడుదుఁ దోలి నమస్కార మా ♦ యీశ్వరునకుఁ
బడుదు సాష్టాంగ మా వెంట ♦ భక్తిఁ దమకు

కపట— దీర్ఘయాయువు యగుఁ గాక ♦ నీకు శిష్య!
భరతమాతకుఁ గల్గు సు♦భాగ్యపదవి

కుబ్జ—(స్వ) "దుష్టునకు దూర" మన్నను ♦ దోసి లొగ్గి
చేరితిని వీని గతియును ♦ వేఱులేక.

(ప్రకాశముగా) గురూజీ! దేశభక్తి యన నెట్టిది?

కపట—కుబ్జా! వింటివా? దేశభక్తిని గూర్చి యా సర్వాల్టర్ స్కాట్ మహాకవి యెట్లు గానము సేయుచున్నాఁడో—

గీ॥ నాదినాదగు జన్మ భూ♦మిద్దె యనుచు
మదిని యేనాఁడు స్మరియింప ♦ మరచినట్టి
మృత్యుహితమగు నాత్మతో ♦ మనుచునున్న
మానవుండును గలఁడె యీ ♦ మహిని యెందు!

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" యను నీతి వాక్యము ననుసరించి కన్నతల్లియు జన్మభూమియు స్వర్గము కంటె నెక్కుడు ప్రియములని మనశాస్త్రములు ఘోషించు చున్నవి. కాని—

గీ॥ దేశభక్త్యోద్యమము గూర్చి ♦ తేటగాను
"దుష్టునకు నంత్యశరణమ్ము ♦ దృష్టిగనుఁడు"
యంచుఁజెప్పెను గవి జాన్స ♦ నాంగ్లమందు
వాసిఁ గన్నట్టి పాండితీ ♦ వరుఁడు యతఁడు.

మఱియు, రుష్యా దేశమునందలి టాల్‌స్టాయి యను జ్ఞాని - దేశభక్తి యనునది "కొందరు పెద్దలు స్వప్రయోజన పరులై జనసమూహమునకు బోధించెడి కపటతత్వ" మని వాక్రుచ్చియున్నాడు. "ఈ స్వార్థహిత దేశభక్త మాంత్రికుల సమ్మోహనాస్త్ర బంధములనుండి విడలించుకొనుఁ" డని ప్రపంచమందలి మహాజనుల కీతఁడు వేయినోరుల మొరపెట్టు కొను చున్నాఁడు. "లోకమునందలి సకలజాతులవారి యెడఁ గల నీ సోదరప్రేమను వెదజల్లవలయును గాని నీ స్వజాతీయులను మాత్రమే ప్రేమింపుచుఁ దదితరులయెడ నీ యసూయా భావ పరంపరలఁ జిమ్ముట నిను సృష్టించిన దయామయుం డగు భగవంతు నుద్దేశమునకు భిన్న" మని యాతని యభిప్రాయము. ఇదియు సమంజసముగనే గాన్పించుచున్నది.

కుబ్జ—గురుమహరాజ్! దేశభక్తుం డన నెట్టివాఁడు?

గీ॥ పట్టణములందుఁ బరిశుద్ధ ♦ ప్రాణవాయు
స్థానము లైన వనములు ♦ దనరుచుండు;

అవియె దచ్ఛ్వాసకోశంబు ♦ లనఁగ నొప్పు;
దేశభక్తులు యటులనె ♦ దేశమందుఁ
బరగ స్వాతంత్ర్యగానంబు ♦ బలుపుచుండ్రి
శ్వాసకోశంబులో యన ♦ దేశమునకు.

[ప్రవేశము: యథార్థశాస్త్రి]

యథార్థ—మహాశయా! ఇఁక కపటదేశభక్తుం డన నెట్టివాఁడు?

కపట—నీ వికటప్రశ్నలను నీవు మానవుగదా!

యథార్థ— అయ్యది నీకు వికటమైనచో నా సంప్రశ్నమునకు నేనే యుత్తరము నొసంగెదను గాక!

గీ॥ కనడియనుగోల్డు స్వచ్ఛంపు ♦ కనక మౌనె!
జర్మనీసిల్వ రగునె నిజంపు వెండి!
దంభవాక్కులువల్కెడి ♦ దైత్యగుణుని
నట్టి నిజ భక్తుఁ డనుకొన ♦ గిట్టదిలను.

మఱియు—గీ॥ నెమిలికన్నులు గనునొకో ♦ నేత్రదృష్టి!
జాలి గల్గునొ బులికిని ♦ జాఱలుంట!
కపటభక్తుని దియ్యంపు ♦ కథలు యట్లె
సత్యతను జూడ జాలవు ♦ నిత్య మిలను.

ముజ్జ—ప్రస్తుత భారతవర్ష చారిత్రమునందుఁ గపటదేశభక్తునియొక్క యాగమనమునకుఁ గతం బెయ్యది?

యథార్థ—నాకుఁ దోచిన పగిదిఁ జెప్పెద నాలకింపుము.

గీ॥ దివిజులును దైత్యులును జేరి ♦ దేవునాజ్ఞ
నంది క్షీరాబ్ధి నమృతం ♦ బరయ నెంచి
మందరాద్రిని గవమటు ♦ మధ్యనిలిపి
సర్పరాజంబుఁ ద్రాడుగా ♦ నలిపి తఱువఁ
గలిగె హాలాహలం బాది ♦ గరళశక్తి;
గాంధిమహాత్ము నదెరీతిఁ ♦ గవ్వముగను

ద్రాఁడు నా బహిష్కారంబు జంటఁ జేసి
జగతి జజ్జట్లు మన రాజ్య చతురతంత్రి
సంద్రము న్యాభర తేయులు జల్లసేయ
బయలువడె ముందు నీ ద్రోహ భక్తుఁ డల్లె.

కుబ్జ—శహబాష్! ఈ సమయంబున నా కృష్ణదేవరాయలె యుండి యుండినచో మెచ్చి మీ కొక యగ్రహారంబుఁ బారితోషికంబుగ నొసంగియుండెడి వాఁడు.

(ప్రవేశము : రామదాసు)

రామ—కపటదేశభక్తుం డన నెట్టివాఁడో నాకుఁ దోఁచిన రీతి నేనును జెప్పెదను- వినుఁడు.

గీ॥ పుష్పరాజంబు రోజాయుఁ బూజితంబు
సమతఁ జాటుచు నీశ్వర సౌరభమును;
చిత్రకారుండు యద్దానిఁ జేతఁ గొలిపి
చూపె మానవు మేధంపు సూక్ష్మశక్తి;
విమలభక్తుండు బ్రకృతి సుమముఁ బోలి
యీశ్వరాంశను గనియుండు నిలను నిజత;
కపటభక్తుండొ నీచంపు ఖనిగఁ దేలె.

ప్రస్తుత భారతవర్ష చారిత్రంబున నీ కపటదేశ భక్తుండును నెద్దియో యీశ్వర సంకల్ప ఫలితంబై యుండ నోపు. మానవుం డీశ్వరోద్దేశముల గ్రహించుట దుర్లభము.

(అందరును నిష్క్రమింతురు)

ద్వితీయాంకము : తృతీయ రంగము.

[రంగము: గృహము; ప్రవేశము: కుబ్జ రాజకీయ వేత్త]

కుబ్జ— (పాట: కాంభోజిరాగము - మిశ్రగతి రూపకతాళము)

ఖద్దరు గట్టక - నిద్దుర బోకుడు- యిద్ధర యిది మీకు - దీర్చును వాంఛలు - యంచును శాసించె - నల గాంధి మహారాజ్. (పల్లవి)

1. రామచంద్రుడు రాజ్య - మేలిన యప్పుడు - యల ధర్మ - రాజుయు - ధాత్రి నేలిననాడు - వెలసిన యది యిదె॥ ఖద్దరు॥

2. రమ్యంపు ఖద్దరు-రత్నాల ఖద్దరు - రవ్వాల ఖద్దరు - రాజా ఖద్దరు - రంగుల ఖద్దరు - ముచ్చట ఖద్దరు - ముద్దుల ఖద్దరు - కలవును దీర్చెటి - కనకంపు ఖద్దరు - దేశదారిద్ర్యము దొలగించు ఖద్దరు॥ ఖద్దరు॥

(ప్రవేశము : రామదాసు)

దాస్ మహారాజ్! ఆ సృష్టిసౌందర్యమును వర్ణింపుఁడు.

రామ—గీ॥ సృష్టిసౌందర్య మెం దెందు ♦ దృష్టిగనునో
యట్టి సౌందర్య మా పర♦మాత్ము దనుచు
నెవఁడు హృన్నమస్కారంబు ♦ నిచ్చ నిడునో
వాఁడె గననగు నా భగ♦ వంతు లీల.

ఏదియో యొక స్త్రీయొక్క యేడ్పు వినఁబడుచున్నది; పోయి చూతము- రమ్ము. (ఇరువురును నిష్క్రమింతురు)

---

ద్వితీయాంకము — చతుర్థ రంగము.

[రంగము : గృహము; కపటమహాశయుని భార్యయగు సీతమ్మ తలయొంచుకొని చీరకొంగుతో నశ్రుజలములఁ దుడుచుకొనుచుండును. కుమార్తెయగు పార్వతి భూమిపై జూచుచుఁ గొంతదూరమున నిలచియుండును.]

సీత—తల్లీ! ని న్నెవు డే గంగలో దింపుదును! నే నే సముద్ర మధ్యమున దుముకుదును! నీ తండ్రికి ధనాశాతత్పరత దప్ప యీ

ప్రపంచమున నింకొక యాశ లేదు. తాత్కాలికముగ నెట్టి మాయలఁ గప్పిపుచ్చినను యాతనికిఁ దుదిసంకల్ప మాధనమే! ఇప్పు డేమి సేతును! ఎవరితో మొఱ లిడుదును! ఈ సంసార శకటభారమును నే నొక ర్తె నీడువజాల కున్నాను. ఆ పరమేశ్వరుఁడే శరణ్యము. జగదీశ్వరా! నా కాత్మశాంతి నిమ్ము.

శా॥ సంతానంబదియె లేదటంచు నొక యా ♦ సన్గల్గుఁ గొన్నాళ్లు యా
సంతానంబును గల్గినంతఁ నిఁక నా ♦ సంసారభారంబుచే
శాంతిన్ సౌఖ్యము గానరావు మఱియా ♦ సౌభాగ్యరాయందు ర
వ్వంత న్గల్గఁగఁ జేసి కొన్కఁ జనుచో ♦ వర్ణింపలే మా వెతల్.

పార్వ—అమ్మా! నన్నుగూర్చి నీ కీ విచారమేల?

సీ॥ శాశ్వతము కాదు యీలోక ♦ సదన మెపుడు
మనుజజన్మంబు గల్గునో ♦ మఱల లేదో!
ధర్మ మగునంచుఁ దోచెడి ♦ దారి యొకటి
గలదు యద్దాని మహిమను ♦ దెలుపఁ దరమె!
ముక్తి మార్గంబు గనుటయె ♦ మోద మొసఁగు.

సీత—తల్లీ! ఈ వేదాంతబోధల కేమి లెమ్ము. ఇట్టి చర్చలఁ జేసిచేసి యా మహాఋషులు దలక్రిందు లైరి. పదునాల్గు వర్షములు బూర్తిగ నిండినవో లేవో యిఁక నీవా యీ యీశ్వరతత్వమునా గనుగొందువు!

పార్వ—నాహృదయము నట్లు తిరస్కరించిన నే నేమి సేయుదాన?

సీత—ఈ మానభంగమును నేను భరింపఁజాలను.

[ప్రవేశము - కపట మహాశయుఁడు]

కపట—ఏమంటివి? మానభంగమా! ఆఁ! అది యెట్టిది? సత్వరమునఁ జెప్పుము.

సీత—(నేత్రములఁ దుడుచుకొనుచు) ఇప్పు డీ కన్నతల్లి నెవఁడు వివాహ మాడును?

కపట—(ఆలోచనను సూచింపుచు) ఓ-హో! తెలిసినది! ఇదియా నీ ఖేదకారణము! చాలు! నీ తెలివికి సంతసించితిని. నాకైనను లౌకికజ్ఞానము లేదనుకొంటివా? సంపడి సేయుదును. నీ దుఃఖాభినయము నపనయింపుము.

[ప్రవేశము: వంటలక్క సుబ్బమ్మ]

సుబ్బ—చాలుచాలు! మీ ఆచారాలూ మీ వ్యవహారాలూ! ఇక్కడ వున్నట్లయితే యిక నాకెక్కడనూ గుప్పెడు మెతుకులు కూడా పుట్టవు కాబోలు! ఎన్నడునూ మీరే నాకు శాశ్వతముని దస్కతు మొహర్లతో నాకు పట్టా రాసి యిచ్చారా? ఈనాటియంత్రం నుంచి మీరు యెవరినైనా వేరే వంటమనిషిని చూచుకోండి నాయనా! నేను యిప్పుడే వెళ్లుతున్నాను. నాకు యివ్వాలసిన జీతమును తరువాత లెక్కచూచి యిస్తురుగాని లేండి. జీతం యెక్కడకు పోతుంది?

కపట—అంతతొందర యెందుకమ్మా? రేపు వెళ్ళవచ్చును లే.

సుబ్బ—నీకు యింతశాంతతి యెక్కడనుంచి వచ్చిందిబాబూ! నీ హేళనపు పలుకులూ, నీ పుల్లవిరుపు మాటలూ, నితీక్ష్ణపు వాక్కులూ, నీ అహంకారపు చూపులూ, నీ విషపు నవ్వులూ, యెక్కడకు పోయినాయి? బాబయ్యా! ఎల్లకాలము వక్క మోస్తరుగా వుండదు. నాయనా! వెనుకచూపు వుండడం కష్టం. ఇది మహా కలియుగం. ఒకె సందర్భంలో - "యెంగిలాకులలో తిన్నవానికి పెద్దబుద్ధు లెక్కడనుంచి వస్తాయి" అని కచేరి రోడ్డుమీది పెద్దనాయుడుగారు మా వెంకయ్యతో సెలవిచ్చిగట. ఆయన నూరుకాలాంలు చల్లగా వుండాలి. మీరూ చల్లగా వుండాలిసిందే అని నా కోరిక. అయితే యేనాటికీశ్వరాజ్ఞ యేలాగుందునో యెవరున్నూ చెప్పలేరు.

కపట—(తనలో) ఏమి యీ మహోపన్యాసము! నేనే మాటలను నేర్పినవాడ ననుకొనుచుండగా నీమె నాకే బుద్ధుల నేర్పుచున్నది.

[ప్రవేశము : కుబ్జ రాజకీయవేత్త]

కుబ్జ—(తనలో) గురువుగారికిఁ దగిన శాస్త్రి అయినది. పాపము! ఆ అక్కగారు మొత్తుకుంటూనేయున్నది. మాకపటయ్యగారి హృదయము హృదయమా! కాదుకాదు. అద్యది రాయియో, రప్పయో, శిలయో, పాషాణమో, ఆ, కనకదుర్గ స్థానమో, ఆపాతకాలరాయుని యావాసమో, ఆసింహాచలపుకొండయో, ఆవేంకటాచలపతి మోకాటి సోపానమో, ఆతూర్పు కనుమయో, ఆ యారావళి గుట్టయో, ఆ వింధ్యాద్రియో, ఆమంచు గప్పిన హిమాచల పర్వతమో - అదంతయు నాకేల? నేనిప్పుడే పోయి యీవార్తను నలుదిక్కులను జాటించి వచ్చెదను. అంతవరకును నాకు నిద్రపట్టదు; అన్నము సహించదు; తోచనే తోచదు; ఏమైనను గానిమ్ము. ఈవార్తను పత్రికలైనచో వైర్లెసు పద్ధతిని బ్రాడ్ కాస్టు చేయవలయును. దేఖో తమాషా!

సీత—నేనీగృహమున - కాదు - యీపట్టణమున నిలచుటకు వీలుండునా? నే నెందరనో గేలి సేసియుండగా నాయెడ వారందరును సానుభూతిని జూపుదురా?

కళ—గీ॥ రాజగృహముల నివసించు♦ఘనులు యెపుడు
రాల రువ్వంగ రాదంచు♦రాదొ తెలియ

సీత— తెలిసి నీకును మత్తతఁ♦దెలివిదప్పె
యెందరెందరు నిన్నుండి♦గుండ లేదొ!
అల్పులిటులనె మైకంబు♦నందుచుండ్రు.

కళ—స్వ.-భార్య రూపవతియైనచో శత్రువగునందురు. నాభార్య రూపవతిగాకున్నను ధనవతియుఁ గొద్దిగా విద్యావతియు నగుటచే నాకిపుడు శత్రువుగనే బరిణమించుచున్నది.) (ఆలోచనను సూచింపుచు) ఈసందర్భమున నన్నధిక్షేపింపగలవాఁడెవడో చూచెదనుగాక! హృదయమా! తొందరపడకుము. సీతా! నీవు శాంతతను జెందుము. పార్వతీ! నీతల్లియొక్క పితృకదనమును

జూచి నీవు దిగులొందకుము. (బిగ్గరగా) ఎవఁడురా అక్కడ? రామా! రాముఁడూ! రామన్నా! కొంచెము సేపటివరకును వీధితలుపును మూసియుంచుము. ఈసాయంకాలమే మనము పశ్చిమవీధిలోని దేవిడీలోనికి పిల్లియు పిల్లికూన సహితముగాఁ బోవుదము.

(యవనిక జారును)

---

ద్వితీయాంకము — పంచమరంగము.

[రంగము: ఉద్యానవనము: ప్రవేశము కపటమహాశయుఁడు కబ్జ రాజకీయవేత్త.]

కప—శిష్యా! ఈ మానససరోవనంబున కా హృత్పంకజం బెంత యలంకారం బగుచున్నయది! పద్మవిరహితంబగు సరస్సును తారాచంద్రికళావిహీనంబగు నిశియాకసంబును సంతానశూన్యంబగు గృహంబును నెట్లు శోభావిహీనములై యుండును! మనుజులయొక్క హృదయములును శూన్యదీప్తము లైనచో నట్టివి యేగదా! ఈ పహాస్రపత్రిని వర్ణింప నలవియగునా! అయినను బ్రయత్నించి చూచెదగాక!

సీ॥ అంబుజంబవు యీవ ♦ అరవిందమవు యీవ
ఆనందయంబుధి ♦ కాత్మపీవ
పంకజంబవు యీవ ♦ పంకేరుహము యీవ
బిసరుహంబవు యీవ ♦ ప్రియతపీవ
సరసిజమవు యీవ♦సాగోరుహము యీవ
సంద్రింపు ప్రేమకుఁ జంద్రమీవ
జలజంబవో దీవు జలమునఁ బుట్టగాఁ
గమనీయ మగుటచేఁ♦గమలమాదు

గీ॥ పుండరీకంబ వౌదువు•పూర్వపుణ్య
కతమునం జేసి కాదె యీ♦గతుల నిన్ను

గానమును సేయ గల్గితో • కనులపంట!
శుభము లొఁగాక నీకు నో సుగుణరాశి!

ఓ పంకేరుహమా!

గీ॥ కనులు చూడియేమొ నిను జూడఁ • గాయుగాచు
పీను లదియేమొ నినువిన • విందుగోను
గంధవాహుండు నిన్నుండి • గనును గుణము
స్పర్శసుఖ మింక నేరికిఁ • బలుక తరము॥

ఓ అబ్జమా!

గీ॥ భ్రమర మా కీటకంబును • భ్రమతతోడఁ
గూట నుంచియు జుమ్మంచుఁ • గూయఁ దోడఁగఁ
గీటకమ్మును భ్రమరమ్ము • తేటఁగనదె!
అట్లె నిను గానవింపంగ • నహరనిశల
నాదు హృదయంబు హృదయాబ్జ • నామ మందె.

ఓ పుష్పవతంసమా!

గీ॥ శ్రీకి యావాస మగుటచే • శ్రేయుతంది
పుష్పరాజంబులం దీవు • బూజ్య తందఁ
బూవుబోఁడులు నీపేరు • బూతఁ గొనుచు
గర్వమందుచు నుందురు • కమలహితమ!

కుబ్జ—గురూజీ! ఈవర్ణన లత్యంత రమణీయములుగ నున్నవి గాని యీ వాగ్విలాపమెద్దియో పిత్త ప్రకోప ఫలితముగాఁ గాన్పించు చున్నది.

కపట—పిచ్చివాఁడా!

గీ॥ ప్రేమసాగర మిద్దానిఁ • బ్రియతదృష్టి
గాంచువానికి మాత్రమే • గానఁబడును;

దరిసి జూచిన దీపియాం ♦ దముల తీరు
గనగరా దది స్వర్గమా ♦ జనఁగఁ జనఁగ.

గీ॥ పూర్వకవులును దెల్పిరి ♦ పుణ్యకథల
సప్తసంద్రాలు యంచును ♦ సరగ నొక్క
యుత్తమాంబుధి నేగంటి ♦ నోలలాడ
దానిఁ దెలియుంగ మది నీవు ♦ ద్వరితపడుదొ.

కుబ్జ—ఉత్తమాంబుధికాదు అయ్యది యున్మత్తాంబుధి. నీవును యీ బంగాళా యఖాత మహాజలంబులం బడి బయనమొనర్చి త్వరలో గమ్యస్థానమును జేరుము. అందుఁ బడి యెంద రెందరు జచ్చియుండ లేదు!

కపట—

గీ॥ మత్తుగలవాని కిదియును ♦ న్మత్త తొసఁగు
జ్ఞాని కిది మార్గమగు బ్రహ్మ ♦ జ్ఞానమునకు;
రాతిగుండెయుఁ గూడ నీ ♦ రామబాణ
వహ్నిదాళక నీరువై ♦ వరలు శిష్య!

కుబ్జ—ఎటులనో బొట్టబోసికొనుచున్న నన్నీ యంధకారమహాసముద్రమున నేల దింపఁ జూచెదవు? క్షమింపుము. నేఁ బోయివచ్చెద.

(కుబ్జుఁడు నిష్క్రమించును)

కపట—ఈ కుబ్జుఁడు శుద్ధ మూర్ఖుఁడు. సృష్టియందలి సౌందర్యమును వీఁ డేమి గనఁగలఁడు? ఆహా! ఆ తామరకమల మెట్లు తనస్థానమునుండి వెలుపల కెంత ముద్దుగ దొంగి తొంగి చూచుచున్నయది !

సీ॥ శ్రీరామచంద్రుండు ♦ చిన్నికుమారులఁ
గన్నంతఁ గాంచిన ♦ ఘనత ముద్దు
హనుమంతుఁ డుదయార్కుఁ ♦ గని ఫలభ్రాంతిచే
భక్షించు నానతోఁ ♦ బడయు ముద్దు
మన్నేల దినెదన్న ♦ మరి నోరు దెరుమన్న
బ్రహ్మాండమును గన్న ♦ భ్రాంతి ముద్దు

పరమాత్ము నెద నిల్పి ♦ పరవశత్వము జెంద
రాధిక గనిన వ♦రాల ముద్దు

గీ॥ యిట్టిముద్దులు యెన్నరో ♦ యిలను వెలయ
పంకజము! నీవు నీమిత్రుఁ ♦ బడయు ముద్దు
నీదువారిని దొలఁగుచు ♦ నేర్పు మెరయ
వెలువరింపంగ వింతయో ♦ నలువసృష్టి!

(యవనిక జారును)



# తృతీయాంకము

## ప్రథమ రంగము.

[అహంభావరావు చాపపైఁ బరుండును; కపట మహాశయుఁడు, దైవికరావు, మునిమ్రుచ్చులరాయఁడు; కరటక దమనకులు మొదలగు వారలు చుట్టు నంటి యుందురు.]

అహం—అబ్బా! ఈ మరణవేదన నెట్లు భరింపనగును! ఒడలంతకు నగ్గి యంటించినను యింత బాధ యుండ నేరదు.

కపట—మిత్రమా! కొంచె మోపికను వహించి యీ కాగితముపై సంతకమును జేయుదువా?

అహం—ఇదేమి? మరణశాసనమా! భగవచ్ఛాసనములఁ దిరస్కరించిన మనల కొక మరణశాసనమా! అయిన సద్దాని నిటుఁ దెమ్ము సంతకము జేసెదను. (సంతకముచేసి కాగితమును మరలనిచ్చును.)

కపట—విశేషముగ మాటాడకుము. విశ్రాంతి మిగుల యవసరము.

అహం—మరణానంతరమున విశ్రాంతియే గదా!

కపట—మరణమును గూర్చి తలంచి భయ మందకుము.

అహం—మరణమన నాకెంతమాత్రమును భయము లేదు. వెఱ్ఱివాడా! నే నింకను జీవింతు ననెడి యాస నీకుఁగలదా? మరణాసన్న సమయమున మన మిదివర కొనర్చియున్న పాపములగూర్చి పశ్చాత్తాపమునందినను గొంత మరణబాధ తగ్గునేమో! కృష్ణభగవాన్! శ్రీకృష్ణ కర్ణామృతమును బఠించు నెడ నందలి పరమాత్మ జీవాత్మ సంబంధ తత్వనిర్ణయమును దెలియఁజాలక నేనే శ్రీకృష్ణు ననుకొనుచు లీలాలోలుడనై జరించినందులకు నన్ను

క్షమింతువుగాక! ధనాశచే బంధుమిత్రులనేగాక దేశమును సహితము మోసగించి నే నొనర్చియున్న పాపము శమించుంగాక. ఆహా! శ్రీకృష్ణుం దలచినంతమాత్రమున నా బాధ తగ్గినట్లున్నది. బాధ తగ్గుటయే కాదు. నా కొక విధమగు దివ్య దృష్టియుం బ్రసన్నమగు చున్నది. స్వరాజ్య సంఘ సభ్యులారా! మీ కందరకును కష్టకాలము రాఁబోవుచున్నది. నా మరణానంతరము మీ రందరును గయ్యము లాడుదురు.

ఓరీ మునిమ్రిచ్చులరాయా! నీకై నేనును గొంతపాపమును గట్టుకొని యుంటిని గదా! ఔరా! ధనమే ప్రధానమనెదవా? పుణ్యపాపములు లేవనుకొనుచుంటివా? దేవుని యెదుట నంతయు నిజమును జెప్పెదనని ప్రమాణ మొనర్చి యనృతములు పలుకవచ్చుననియా నీ సందేశము! శహబాష్! మునిమ్రిచ్చు నామమునకు దగినట్లు బలికితివి ఆహా! ఏమిచిత్రము! మీ కందర కొకేసారిగ వినాశకాల మాసన్నమైనదా? లేనిచో నట్లు కుటుంబమంతయు నొకేసారిఁ గట్టఁగట్టుకొని యసత్య ప్రమాణములను జేయుదురా? పాపభీతి యొక్కింతయైనను లేదా? పాపఫలమును శలభములవలె మ్రగ్గుదురు గాక! ఈ మునిమ్రిచ్చు సత్యదూరుఁడై యుండియు స్వరాజ్యమే యాతని యాశయమని చాటించుచున్నాఁడు. ఓరీ! "సత్యం వద ధర్మంచర" యను నుపనిషద్వాక్యముల నలంకారమునకా నీ గృహాంగణమునఁ దాళఫలములఁబోలు యక్షరములఁ జిత్రింపించి యుంటివి!

క్లియోపాత్రాదేవీ! నీ మందిరమున జరిగి యున్నట్టియు జరుగనున్నట్టియు మహాపాతకము లన్నియు నాకన్నులకుఁ గట్టినట్లున్నవి. ఇంకను యెంతకాల మీ మహా నాటకమును బ్రదర్శింప నున్నావు! ఓరీ వెఱ్ఱివెంకటాయా! నీ సంసారమును నీవు చక్కఁబెట్టుకొనఁ జాలక యూరివా రందరిపై

నలిగెదవేల ? ఆ క్రియొపాట్రాదేవియొక్క పాదరక్షల నీశిరముపై నిడుకొని యూరేగుచుఁ దిరుపతియాత్రను చేసికొని వచ్చినచో నీవు గొంతవరకు దోషవిముక్తుఁడవు కాఁగలవు. కపటమహాశయా! అరెరె! నీవెట్టి ఘోరమిత్రద్రోహ మొన రించుచుంటివి! కామినీ కాంచనప్రియత మూలమున గదా యిట్టి దుష్కర్మములకు దోసి లొగ్గుచుంటివి. యుగంధర రాయా! పాపీ! నీవు చేయుచున్న మహా పాపకార్యములను నీకు నేను పుత్రుఁడనై యున్నను సహింపజాలనుసుమీ! నేను జేసియున్న దుష్కర్మల కన్నిటికిని నా హృత్పూర్వకమగు పశ్చాత్తాపము నందుచుంటిని కాని యీ మరణాసన్న సమ యమున నిఁక నేమియుఁ జేయఁజాలకున్నాను. శ్రీ కృష్ణ భగవాన్! ఆ యీ పాపరంగములకును నా యంతరాత్మ దృష్టికిని మధ్యగ నొక తెరను వై చెదవు గాక? అదేమి! వేణు గానము వినవచ్చుచున్నది. కృష్ణా! నన్ను స్వయముగ గొం పోవ నీవే వచ్చుచుంటివా? సిద్ధముగనే యుంటిని. కృష్ణా! కృష్ణా! రక్షిమ్మ. నా యాత్మ నీలో లీనమగునా? లేక కర్మానుభవ ము కొఱకు కింకను నిమ్మ లుండియున్నవా? (అంతట ప్రాణమును విడచును)

మునిముద్రచ్చు—నారాయణ నారాయణ!

కపట—ఈ పురుషుని జీవితమున కంత్యాధ్యాయము ముగిసినది.

కరటక—శ్రీ రామ రామ!

(యవనిక జారును)

---

## తృతీయాంకము: తృతీయరంగము.

[రంగము: గృహము. ప్రవేశము: యథార్థశాస్త్రి, ప్రకాశరావు]

యథార్థ—మహాశయా! మనపట్నములోనిదే కాదు- మన దేశము లోని - ఆర్థికమహాసముద్రమంతా యొక్కసారిగనే అల్లకల్లో

లమై పోయినది! కపటవేశభక్త వాతావరణస్థితి మిగుల తీవ్రతను వహించియున్నది. ఈ సందర్భములో మన కపటమహాశయుడు జుట్టుకూ జుట్టుకూ ముడిపెట్టి ఒక్కలాటున యిరువది వేలు లాగినాడట, నిజమేనా?

ప్రకాశ—ఏమి చెప్పమన్నారు! చెప్పుకుంటే మనకే సిగ్గు. రామారావూ ప్రసాదరావూ చట్టనిర్మాణసభ యెన్నికలకు నిల్చినారు. రామారావు గెల్చినాడు. ప్రసాదరావు ఓడిపోయినాడు. అంతట, రామారావు తాలూకు మనుష్యులు, బ్యాండు, భేరీ, బాకా, సన్నాయి, రండోలు, తప్పెట, ఖాలీ సీనారేకు డబ్బా యిత్యాది ప్రళయ కోలాహల ఝాంకారములతో, జనముల గుండెలదరిపోవునట్లు ధ్వనిచేయుచు యేబది గ్యాసులైట్ల దేదీప్యమానమగు కాంతిసహాయమున నూరేగుచు, ప్రసాదరావు యింటిముందర నిలచి "శ్రీయుతులగు రామారావు పంతులుగారికీ జే" అని సుమ్మార్రు దిక్కులు పిక్కటిల్లునట్లు గర్జించినారట. ఎన్నికలోని అపజయమున కిదివరకే చిన్నతనమును బొందియున్న మహానీయునకీ గోల యంతయు గోరుచుట్టుపైన రోకంటిపోటువలె నసాళమున కంటెను. ఇదే సమయమునా చూచుకొని మనకపటయ్య ప్రసాదరావు యొద్దకు వెళ్లి బాగా సాంబ్రాణీ పొగ వేసినాడు. రామారావుయొక్క యెన్నిక అంతా అక్రమమన్నాడు; చెల్లదగినది కాదన్నాడు. సాక్ష్యము అంతా గాలిస్తానన్నాడు. ప్రజాభిప్రాయమంతా ప్రచారమువల్లనూ వార్తాపత్రికా ప్రకటనల వల్లనూ త్రిప్పుతానన్నాడు. ఇరువది వేలు తనచేతిలో బెట్టి జమాఖర్చు చెప్పమని అడుగకుండాయుంటే యీ యెన్నికను తిరుగదోడుటకు కావలసిన వ్యవహార గ్రంథమంతా నడపుతానన్నాడు. పైసా చేతినిండా పెట్టుకుంటే లాయర్లకేం తక్కువ! పత్రికాప్రచారమున కేంతక్కువ! జనము రైళ్ళపైన, మోటారు బస్సులపైన, జట్కాబళ్ళపైన, సైకిళ్ళపైన ఊపిరి తిరుగకుండా పరుగులెత్తారు. అఫిడవిట్లు దాఖలు చేశా

రు. సాక్షులను విచారించారు; అడ్డు సవాళ్ళు వేశారు. అడ్డు సవాళ్ళను ఖండిస్తూ సాక్షులను మరల ప్రశ్నించారు; బడా బడా వకీళ్ళంతా వచ్చి యిరుపక్షాలా వాదించారు. వ్యవహారం అంతా ప్రాణాలు విసికేటంతవరకూ నడచిందీ నడచిందీ- చిట్టచివరకు తుస్సుమన్నది. అందరూ తెల్లపోయినారు. మన కపటమహాశయుడు లోలోపల గొల్లుమన్నాడు. అతని బృందమంతా దైవఘటనకు మనమేం చేస్తా మన్నారు. ఇరు వైపులా సంచులు వదలినవి. ఎట్లాగా హరించినవో ఆ పరమేశ్వరునికే యెఱుక !

యాథార్థ—మన ప్లీడరు నరసింహమూర్తి కూడా మనవానిచే టోపీపడ్డాడట నిజమేనా?

పరికాళ—లుబ్ధేశ్వరరావు యొక్క యిన్సాల్వెన్సీలో మనవాడు లోపాయికారీ భాగస్థుడుగా జేరి - నరసింహమూర్తి, అమృతం పంతులు, దిగంబరరావు యిత్యాది మిత్రులచేత నాతనికప్పు లిప్పించి వారలందరను గోతిలో దింపినాడు. దిగంబరరావును నిజముగా దిగంబరరావుగనే చేసెను. దైవికరావును కూడా యీ గోతిలో దుంకమన్నాడు. ఇదే విధముగా మన కపట మహాశయుని యొక్క సహభావమువలన చాలమంది యిక్కట్టుల నందియున్నారు. ఇందిరమ్మకు వెయ్యిరూపాయల నప్పిచ్చి అప్పును పెంచి ఆమెను నానా చిక్కులుపెట్టి యెనిమిది వేలు ఖరీదుచేసే కొంపను హామాంతముగా మ్రింగివేశాడు. ఇంకొక వ్యవహారములో లోపాయికారీ అయి మామకూ అల్లునికీ పోరాటముపెట్టి అల్లునిఖర్చుపైన తాను మేడను కట్టించుకున్నాడు. ఒక స్నేహితుని ధన మాతని యొద్ద నిలువ యుండగా తనయిచ్చవచ్చిన ట్లామొత్తమునకు లెక్కచెప్పి చివరకాతనికి పదిరూపాయల జరిమానాను కూడా విధించి నాడట. వాని యాటలీ విధముగా సాగుచున్నవి. లా వ్యవహార మేమైనా యుంటే మన క్రాక్ (Crack) ఆతనికి సలహా నిచ్చుచుండును.

## తృతీయాంకము — చతుర్థరంగము.

(రంగము:—గృహము; ప్రవేశము : కపట మహాశయుఁడు; కుబ్జ రాజకీయవేత్త)

కపట—

ఉ॥ ఎట్టెటొ స్నేహసాగరము • నీదియుఁ బత్రిక చర్చ లార్చియున్
గట్టిడి కృష్ణసర్పమును • గాసిలఁజేసి మఱొండు ద్రోలియుఁ
గట్ట! యొకింత శాంతముగఁ • గాలము ద్రోసెడి మాకు ని
ప్పట్టునఁ బిడ్గుమైఁ బడిన • పాటున గౌరవహాని గల్గెగా.

కుబ్జ—మహానుభావా ? ఏల యిట్లనెదవు ? నీ ప్రియశిష్యుండ నగు నే నుండ నీకేమి కొరత ?

కపట—నీవు చూడలేదా నేటి మధ్యాహ్నము దేశీయమహాసభా రంగమున జరిగిన గంద్రగోళము ! ఆ వైష్ణవబ్రాహ్మణుఁ డొకప్రక్క నొకగ్రంథమును జదువుచు మఱియొక ప్రక్క నన్ను జూచుచు నొకేవిధముగ వెకవెకలు సాగించెను. ఆతోక తలగుడ్డవాడు బుర్ర నూపుచుండెను. ఆ దృశ్యము నా హృదయమున కెంత కంటకముగ నుండెను! నే నాగ్రహమును బట్టజాలక యిప్పుడే కొంచెము వెలువడితిని. నామిత్రుఁడే నాయెడ నిర్దయుఁడై నాయొక్క గుట్టునంతను బయలు వెట్టెను.

కుబ్జ—ఎల్లకాలమును మనయాటలే సాగివచ్చునా ?

గీ॥ బుద్ధిబల ముండియునుగూడ • బుద్ధిహీను
లగుచు నుందురు గొంద రీయవనియందు
నీవె తార్కాణమా దిందుకు • నిక్కముగను;
తరుణ మఱయించినంత నే • దారుమారు
సల్పుదురు కొంద రుర్విని • సాధుమతులు;
యిందులకు నీదు నెయ్యమే • యింపు సాక్షి.

గురూజీ! నీకును నీపూర్వస్నేహితునకును సంధియగుమార్గము లేదా?

కపట— లేదు. నే నందుల కిపుడు బ్రియత్నించుట పౌరుషహీనము.

కుబ్జ— ఇఁక నేఁ బోయి వచ్చెదను.

(యవనిక జారును)

(నేపథ్యమున)

సీ॥ ఆకాశరామన్న • లేఖలన్ వ్రాయింప
నించుక జంకని • తుచ్ఛుఁ డతఁడు
ధన మొదవును యన్న • దగ మాన యభిమాన
ము ల్లాడ నెఱుఁగని • మొరటు యతఁడు
సోదర భావంబె • సులభమా స్వారాజ్య
సోపాన మనెడి వా•క్శూరుఁ డతఁడు
దేశాభిమాన యా•దేశముల్ హూరున
వాక్రుచ్చి మ్రోగెడు • వక్త యతఁడు

గీ॥ పౌరుషంబుల నీ రీతిఁ • బలుకుచుండి
మొట్టులైనను బ్రతివాని • నేమరింప
యత్నమును సేయుచుండెడి • యతఁడె కపట
దేశభక్తుండు యంచును • దెలియుఁ డయ్యా!

గీ॥ భరతవర్షంబు మజ్జన్మ•ఫలము యనుచు
బహుదభంగుల గానంబు • బఱపుచుండి
జన్మజన్మకు మరపురాఁ • జననిఁ ఘోర
ద్రోహములఁ జేయుఁ బాపియు • దుష్టుఁ డీఁడె.

గీ॥ దేశమంతట సహకార • దీక్షబూన
వ్యాసములఁ జాల సొగసుగా • వ్రాయు వాఁడు
యిచ్చిపుచ్చుకో ల్గడు హెచ్చ•రించు వాఁడు
పుచ్చుకొనుటందుఁ గనుచు సం•పూర్ణ ప్రజ్ఞ
యిచ్చుటకు మాత్ర మొప్పడు • యెపుడు వీఁడు.

కపట— అబ్బబ్బా! ఈ ప్రపంచ మంతయు ఫిరంగిగుండ్లతోఁ చేయఁ బడిన ట్లున్నదిగదా! (యవనిక జారును)

## తృతీయాంకము : పంచమ రంగము.

[ప్రవేశము : కరటకశాస్త్రి, కుబ్జ రాజకీయవేత్త.]

కుబ్జ—ఏమి ! గురువుగారగు కపటమహాశయుండు విచారసాగరమున మునింగి యుండెనా! కారణ మేమై యుండును?

చం॥ తనధన మేమిరైన వెతఁ • దల్పఁగఁ బోయెనొ వడ్డికిచ్చినన్

కరట—అట్టి దెన్నఁడుఁను బొసఁగనేరదు.

కుబ్జ—ఘనుడగు స్నేహితుండు వగఁ • గల్గఁగఁ బల్కెనొ తీవ్రవాక్యముల్

కరట—అట్లును జరిగియుండ లేదు.

కుబ్జ—వినిసితవార్తపత్రికలు • వీచెనొ వ్రాతల నాత్మ నొచ్చఁగన్

కరట—వార్తాపత్రికలు వాతావరణముం బోలి గొట్టుకొని పోవుచుండును. అట్టి వ్రాతల సరకుసేయఁ బనియే లేదు. రామాయణమువంటి గ్రంథము వ్రాసిననే కలకాలము చెప్పుకొనుచుందురు.

కుబ్జ—మనమున నేమి దోచ దిక • మాయ యదెద్దియొ మర్మ మేమిటో.

కరటక—నిన్నటిదినమున దేశీయమహాసభాసందర్భమున నొకయద్భుత దృశ్యము ప్రసన్నంబయ్యె. అదియే గురువుగారికి హృద్బేదన మొనర్చెను. అ దెట్టి దనిన:—

సీ॥ ఏదిక్కుఁజూచిన • నాదిక్కుఁ గనఁగుఁ
బ్రిల్లంపు భక్తుని • బ్రికటనములె
యేశబ్దములు విన్న • నాశబ్దములయందు
వినఁగు నాతని • వింతకథలె
యేమాటలాడిన • నామాట లన్వర్థ్యఁ
జెలరేగు నాతని • చేటుక్రియలె
యేభావములఁ గన్న • నా భావములఁ గూడి
చలియించు నాదుష్టు • చరితములుమె

సీ॥ మహామదాలియు దాసుయు ♦ మఱియు మోతి
శ్రీనివాసుండు యూ దేవి ♦ శ్రీ సరోజిని
వేంకటప్పయు యిత్యాది ♦ విబుధవరులు
కనుల గిఱ్ఱిన ద్రిప్పిరి ♦ కపటు వైపు.

కుబ్జ—గురూత్తమా! కపటమహాశయా! ఈప్రపంచమున నీ వెవ్వరి గౌరవించితివి! చివరకు నీగతియు నిట్లు కావలసి యుండెనా! కర్మఫలము ననుభవింపుము.

(యవనిక జారును)

# కపటదేశభక్త పట్టాభిషేకము.

## చతుర్థాంకము.

### ప్రథమ రంగము.

(ప్రవేశము—యథార్థశాస్త్రి, రామదాసు)

రామ—ఏమండీ శాస్త్రిగారూ! మహాత్ముని దర్శించుటకుగాను జను లెల్లరు నొక యాత్రా స్థానమునకుఁ బోయినట్లు బోవుచున్నారు. చూడుడు!

యథార్థ—ప్రజాశక్తియన నిట్టిదే! ఇప్పుడీ జనము నెవఁడాపఁగలఁడు! వీరలయొక్క ఆవేశమెట్లున్నది! ఇట్టిసమయమునఁ బ్రభుత్వమువారు శాంతమును గనఁబరచుటయే ప్రభుత్వమునకును బ్రజలకును క్షేమకరముగదా! మనమును మంచి హుషారు మీద నుండవలయును. శీఘ్రముగఁ బోవుదము రమ్ము.

రామదాసు—(పాట-చక్రవాక రాగము - ఆదితాళము)

(పల్లవి) రండు పోదాము రండు - అల గాంధిమహాత్ముని - గాంచంగ వేగమె ||రండు||

1. రాటము ద్రిప్పుచు - రఘురాము దలచుచు - భారతమాతకు- భారవిముక్తికై - సారవిహీన - సం-సారము బాసిన - శూరు గన - వేగమె ||రండు||

2. జగతిని జనమెల్ల - హాహా యనంగ - స-హాయ నిరాకరణ - మంత్రంబు బఠియించు - మహానీయు జూడంగ ॥రండు॥

3. కారాగార మన - వెఱువక నెవ్వడు - జేరునో యాసిర్వ - చారుని దర్శింప ॥రండు॥

4. తప్పెవడు చేసిన - తన తప్పు-గా నెంచి తప్పక నుపోషవ - వాసముల్ జేసెడి - వరభరత - పుత్రునికి - వందన మొసగంగ ॥రండు॥

5. ధర్మములకు నెల్ల - సద్ధర్మమగునట్టి-యహింస ధర్మము - నెఱిపెడి దొరగాంచ ॥రండు॥

శహబాష్ ! ఏమిజనము ! ఏమి గుంపులు !

యథార్థ—గాంధిమహాత్ముఁడీ పట్నమునకు నిన్నటిరాత్రి వచ్చియున్నాడు. ఇప్పుడే గొప్పసభ జరుగనైయున్నది. చూచితివా ! దేశభక్తులెల్లరు నెట్లు పనిచేయుచున్నారో ! తమతమ పైయుత్తరీయంబులఁ బట్టుచుఁ గానుకల నెట్లిగైకొనుచుండిరో చూచితివా ? కొందరు రూపాయలు మరికొందరు సవరములు మొదలగు నాణెములనేగాక, దమతమ యుంగరములను, జేబుగడియారములను, మణికట్టు గడియారములను, ఛత్రములను, కొందరు స్త్రీలు తమనగలను నెట్లు దేశవినియోగమునకై యిచ్చుచుంటిరో కంటివా ?

రామ—ఇట్లియ్యబడు ధన కనకవస్తు వాహనములన్నియు నిజముగ దేశహితార్థమే వినియోగ మగునా ?

యథార్థ—మనము చెప్పఁజాలము. కొందరు తస్కరులుండకపోరు. ఈ దేశభక్తులలోఁ గొందరు ధనాశచేఁ బనిచేయువార లుండియున్నారు. వారు పొట్టపోసికొనిన బిమ్మట గదా యేపనినైనను జేయనగును !

రామ—దేశభక్తాగ్రేసరుల నందరను జూడవలయునని నేను మిగుల గుతూహల పడుచున్నాను. దయచేసి వార లందర నాకుఁ జూపుదురా ?

యథార్థ—ఆహా! మనము వచ్చిన పనియే యద్దిగదా! అటులనే జూపెదను. అల్లదుగో! ఆ యుపన్యాస వేదికపై సింహాసనము నధిష్ఠించిన మహాపురుషుఁడే గాంధీమహాత్ముఁడు. ఆతని కుడి ప్రక్కను గూర్చున్నవాఁడు నెహ్రూ పండితుఁడు. ఎడమ ప్రక్కను చిత్తరంజనుఁడును లజపతిరాయియును ఆసీనులై యున్నారు. బెబ్బులులవలె నున్న యాయిరువురు మహమ్మదీయులును షౌకతాలీ మహమ్మదాలీలు. వారలకు ముందుగ నాసీనులై మఱికొందఱు దేశభక్తు లుండియున్నారు.

రామ—మహాత్ముని వెనుకప్రక్క నొక చిన్నగుంపు చేరియున్నదే! వార లందఱెవరు?

యథార్థ—ఆ చిన్నిగుంపునకు మధ్యగ నిలువబడిన యాతనే కపట మహాశయుఁడు. ఆతని కుడిప్రక్క నేలనో నేఁడు ముఖము వెలవెల బోవుచుండి పంజాబీవలె దుస్తులను ధరించిన యాతఁడే యాతని రాజకీయ మిత్రుఁడు. రణరంగంబున దుర్యోధనునికిఁ గర్ణుఁ డెట్టివాఁడో రాజకీయ రంగమునఁ గపటమహాశయునికీ స్నేహితుఁ డట్టివాఁడు. ఆతని కెడమ ప్రక్కనున్న వ్యక్తిని జూడుము. ఆతఁడు సర్వమును త్యజించిన సన్యాసివలె నెట్లుండెనో! ఆతని యాంతరంగిక జీవితము కడుంగడు శోచనీయము. ధనమును ప్రోవుజేయవలెనన్న యిట్టి బూటకపు వేషము లావశ్యకములు. వీరు మువ్వురీ కపటదేశభక్తనాటకమున బ్రహ్మవిష్ణుమహేశ్వరు లనందగు.

రామ—దేశమునంతను పన్నులియ్యవద్దని బోధించి తనభూములకు మాత్రము తమ్ముని చేతనో పినతండ్రి చేతనో పన్నులను జమకట్టించి నట్టి ప్రముఖు డెవఁడు?

యథార్థ—అల్లదుగో! ఆ జనమధ్యమున నేమియుఁ దోచనివానివలె ముందు వెనుకలకుఁ బరువులెత్తుచున్న యాతఁడే ఆ మహానీయుడు. అట్టి భూములను దరుపాతనైనను యాతఁడు తిలకు స్వరాజ్యనిధిక్రింద నిచ్చియుండెనా? మఱియే! ఆత నంతటి

పిచ్చివాఁడా! ఎందుల కిచ్చును! ఇట్టివార లందరును మహా దేశభక్తులే!

రామ—ఏదియో వీరితో ప్రసంగించ వలయునని ముంగులకు వ్రాసి కొని వచ్చుచున్న యా బట్టతలాతఁ డెవఁడు ?

యథార్థ—ఆతఁడే మునిప్రముచ్చుల రాయఁడు. ఈతను మాట్లాడు నదంతయు వేదాంతమే. "స్వ" అనువరకు యాతని వేదాంత మంతయుఁ బటాపంచలగును. ఈతనికిఁ గుటుంబముయొక్క అప్పుతో సంబంధము లేదట. ఆ స్త్రీనే కడుపుబ్బువరకును లొట్టలు వేయుచు మెక్కుచుండును. ఇప్పటికిని యాతనికి సత్యమన్న వెగటుగాఁ దోచును. ఇట్టివారలే మనకు మహానాయకులు, జాతీయవాదులు, ధర్మసంస్థాపకులు, దేశసంరక్షకులు, స్వరాజ్య రథచోదకులు!

రామ—వారి సమీపముననె తమ పైరుమూళ్ళను విప్పి పట్టుకొని కానుకలను గైకొనవలయునని తొందరపడుచుండెడి యా యిరువురు మహాపురుషు లెవ్వరు ?

యథార్థ—వారలే కరటకదమనకులు. వీరిరువురును గపటమహాశయునియొద్ద భట్టుగీతములను జదువుచుందురు. వీరల నామములు లోకప్రసిద్ధములే. వారల ప్రక్కనే వీరయోధునివలె దంభ సంస్కారరా వుండి యున్నాడు. చూడుము. ఈతను నాన్ కోఆపరేషన్‌ను ప్రోత్సాహము చేయుచుండును. జనులను మరల కోర్టులలో వ్యాజ్యముల లోనికి దింపుచుండును. ఒక పక్షముననే బంధువునో ప్లీడరుగ నేర్పాటు చేయును.

రామ—దేశమందు స్వార్థత్యాగ మెట్లున్నది ?

యథార్థ—అదియే కానరాకున్నది. ఒక దేశభక్తుఁడు తన యావదాస్తిని భార్యపేరట దఖలు పత్రమును వ్రాసియున్నాడు. స్వార్థమే విశేషముగ గానబడుచున్నది. నిజమైన స్వార్థత్యా

గులు కోటికొకరైనను మందునకు సహితము గానరాకున్నారు. వందలు వేలే గాక లక్షలు గూడ మ్రింగ నేర్చినవారున్నారు.

రామ—వీరందరను వెనువెంట నంటి యీ మూల గూర్చుని యున్న యీ వృద్ధుఁడగు పొట్టి బాపనయ్య యెవడు?

యథార్థ—ఆతని సర్వసామాన్యునిగఁ దలఁప రాదు. నవీనయుగంధరుఁడన నాతనియేఁ జెప్పవచ్చును. ఈతనికి గానమన్నఁ దల నొప్పి. అట్టివానిగూర్చి యీ షేక్స్పియరు మహాకవి యెంత చక్కగ వర్ణించెను!

గీ॥ ఎవఁడు గానశూన్యతను దా • నెవను గనునో
యెవఁడు మధురస్వనశ్రుతి • నవనిఁ గనఁడొ
వాఁడె దగు దేశద్రోహంపు • వర్తనములకుఁ
గపటయుక్తులకును గొల్ల • గాంచుటలకు.

అసత్యప్రమాణముల కీతను పుట్టినిల్లు. ఈతను చాలకాలమునుండి స్వర్గమునకు సువర్ణసోపానముల నిర్మింప వలయునని అంచనాను దయారు చేయుచున్నాఁడు. ఈ ముసలికి సన్మార్గవృత్తిని బోధించుటకీ భువి నొక్కరైనను గానరాకున్నారు. వీరందరతో మన కేల? మహాత్ముని యుపన్యాసము ప్రారంభము కాఁబోవుచున్నది. అటు ప్రక్కకుఁ బోవుదము రమ్ము.

(ఇరువురును నిష్క్రమింతురు)

## చతుర్థాంకము - ద్వితీయ రంగము.

[రంగము : గృహము; ప్రవేశము - కపట మహాశయుఁడు, కరటక శాస్త్రి]

కరట—మిత్రమా? నీ వట్లు సమర్థించుకొనుటకును నీ మనస్సాక్షి నవ్విధముగ సంతుష్టిపరచుకొనుటకును యెంత మాత్రమును మార్గము గానరాదు సుమీ!

కపట—ఈ ప్రపంచమున మనుజునియొక్క నడతయందలి లోపాలోపములఁ బ్రతిఫలింపజేయుట కా మిత్రునివంటి దర్పణ మింకొకటి కానరాదు గదా!

కరట—నిజము బల్కితివి. మిత్రమా! నీ వా వాఁడు నా మూలమున నా దురదృష్టుని యెడ జరిగించిన వాగ్దత్తముల నొక్కటైనను దక్కించుకొనలేక పోతివిగదా!

కపట—ఆతను నీతో నేమనెను?

కరట—ఏమనును! మనము చేసిన దుష్కృత్యముల నన్నిటిని సింహా రోదనము జేసెను. "నే నేమియు నెఱుఁగను. అంత దుర్మార్గమును నీవే యొనర్చియుంటి" వని నేను వాపుచ్చి నాకంట నుష్ణ జలముల వాల్చితిని. ఇప్పుడు నీవును నేనును భారతవర్షమునఁ దలయెత్తి నడచుట కాస్పదము లేకున్నది. నీవు మొండి బండ వాఁడవు గనుక నించుకయు సిగ్గును వహింపక యింకను దల యెత్తుకొని తిరుగుచున్నావు.

కపట—ఆ దురదృష్టుఁడు మఱొకసారి నన్ను దీనవాక్యముల నడిగిన చో నన్ని వాగ్దత్తములను విధికృతముగఁ జెల్లించి యుందును గదా!

కపట—నీవొనర్పవలసిన విధికృతముల కాతని దీనవాక్యము లేలఁ గావలయును? నీవెంతటి మూఢుఁడవు! ఎంతటి మూర్ఖుఁడవు! నీ మూఢత్వమునకుఁ దోడగు నీమూర్ఖత్వమే నిన్న పకీర్తిపాలు జేసినది. ఆతఁడు నీ పాదాక్రాంతుఁ డగునని తలంచితివా?

గీ॥ ధీరు లేనాఁడు నాజి వెన్ద్రియ గిలను
కొండలంతటి కష్టము ♦ లుండఁబోవు;
ఎండమావుల వలె నవి ♦ యెగిరిపోవు
గాని వారికి సేయవు ♦ హాని నెపుడు.

తుద కాతఁడు నాచే నీకీక్రింది సందేశము నంపియున్నాఁడు.

సీ॥ ద్రోహచింతన జేసి ♦ తోటివారల ధన
మపహరించుట దగ♦దంచు ననుము
విత్తంబుఁ జూచుచు ♦ విఱ్ఱవీగుచు నేరి
దుర్భావ లాడుట ♦ దుష్ట తనుము
కండకావరమునఁ ♦ గన్నులు గన కేరిఁ
గొట్టఁబో జన దంచు ♦ గుర్చ్చి యనుము
సోదర బృందంబు ♦ వేధ సేయుట లెల్ల
దవ కోగు యే యంచు ♦ గనుము యనుము
గీ॥ కపటభక్తుని రాజ్యంబు ♦ గల్ల యనుము
చేటు యే గల్గ నైతాను ♦ చెలిమి ననుము
దేవు నెడ భయభక్తులఁ ♦ దెలియు మనుము
ధర్మ మింక దప్ప శిక్షయుఁ ♦ దప్ప దనుము.

మఱియు —

గీ॥ ఏది యెటులున్న సహరిగా♦నేదొ నెపము
బెట్టి యాతని బల్లిట్టి ♦ కొట్టఁబోయి
ద్రోహమును బూని తనె నీవు ♦ దొంగవలెను
కారుకూతల కేక 'కఫ♦ద్దారు' యనిమె;
శరణు వేడఁబుఁ దప్పదు ♦ శాస్తి యనిమె.

( నేపథ్యమున )

సీ॥ కపటంపు లేఖలఁ ♦ గల్పించియును మఱిఁ
జిక్కకుండెడి మహా ♦ టక్కులాఁడు
పాంచాల ఘోర ము♦ల్బల్చక్కగను బల్కు
పొగడత లందెడి ♦ బుద్ధిశాలి
బాసనీలగ నెల్ల ♦ పౌరుల నెంచుచు
రారాజువలెఁ గుల్కు ♦ రమ్యమూర్తి
సుందర మ్మగు మహా♦సౌధ దుస్సంగ్రహ
సిద్ధికైఁ దలకిందు ♦ సెందువాఁడు

గీ॥ సత్యమన్నను బడని యా♦సత్యపురుషుఁ
డెట్టి సర్వోద్యమమును జే♦పట్టినాఁడొ
మున్ను దెల్పుఁడు యీ వెన్క ♦ వాని మోముఁ
జూడ మనసగు శుభమొ య♦శుభమొ కాని.

కపట— ఈ యెత్తిపోడుపుమాటల నెట్లు సహింపగలను! కాలము దప్పి వచ్చినపు డేమి సేయఁగలను!

( యవనిక జారును )

---

చతుర్థాంకము - తృతీయ రంగము.

[ప్రవేశము: సుబ్బిరెడ్డి, నరసారెడ్డి]

సుబ్బి— ఈమద్దె సొరాజ్యపోళ్ళందరూ మావూరొచ్చారురా బాబూ! ఏం చెప్పను ఆళ్ళ హడావుళ్ళు! మోటారుబండిమీద పడి - ఒకరు కారు - యిద్దరు కారు - అరుగురొచ్చారు - జండాలు కూడా పట్టుకొచ్చారు. మా రేవుల్మ గుడిదగ్గర మర్రిచెట్టు కింద మకాం మేశారు. అందులో వకడు మొదమీద కర్రేసుకొని యేమిటోశాడురా బాబూ! మొడకు కొంకెకర్రా కళ్ళకు బంగారపుజోడూ - వంటికి ఖద్దరుచొక్కాయీ - కాళ్ళకు ఆకుచెప్పులూ ఆడూ - బలే హాసుగా వుపన్యాసం చెప్పాడు. ఆడి కప్పుడు జెయిలులోకి లాక్కుపోతే సిద్ధంగా వున్నట్లు మాటాడాడు. ఆచుట్టుపట్ల ఆరుమైళ్ళ దూరంలో యెక్కడా యెరవ్రి తలగుడ్డాయన లేడు లే. ఇంకోడు - ఆడికి చొక్కా లేదు సరే గందా - వంటిమీద గుడ్డకూడా సరిగా సూచుకోకుండా యేమొగిరిపడ్డాడురా బాబూ! మందు యేసంగిలో మంచినీళ్లు తాగినట్లుగా మాటాడాడు. ఆడి పేరేటో తెలదుగాని సింవం లాగ అరచాడురా బాబూ! మా బుల్లి యెంకటసుబ్బయ్యగారి రామయ్య వుండాడే ఆడు బూమిమీద నిలలేకపోయాడు. ఆళ్ళతో కూడా యీడూ ఎగిరిపడ్డాడు. ఈళ్ళందరూ సొరాజ్యం

మాటకట్లు కొచ్చారా యేంటి అనిపించింది. రెండురోజులు ముందుగానే ఆళ్ళునప్పారుని చెప్పినారంట. కాఫీలు, ఉపమాలు, పళ్ళూ, ఫలారాలు - యివన్నీ సిద్ధం చేశారా మావోడు! ఈసంగతి యెవడికీ తెలలేదు. ఉపన్యాసాలు అంతా అయిపోయినాక మావోడు కూడా మాటాడాడు. ఇంతసోకుగా మాటాడడం యీ డెక్కడ నేర్చుకుండాడురా! నా కొచ్చిరమొంది. అందరికీ వందనా లన్నాడు. అప్పుడు ఒక బక్కాయన లేచి - ఆయన కూడా అదోరకు తెగ్గోసినాడే "పచారం జరపడానికిన్నీ సొరాజ్యానికిన్నీ మీరందరూ చందా లెయ్యాలి" అన్నాడు. "ఓసరో! ఈళ్ళయెత్తిదిరా బాబూ" అని నేను కనిపెట్టి మెల్లిమెల్లిగా కర్రాకి తలగుడ్డా సవిరించుకుంటుంటే మా చిట్టోడుండాడే ఆడొచ్చి కదలనిచ్చాడు కాడు. "కూకో బాబయ్యా" అని కూకుండమెట్టాడు. ఆమట్టున పెద్ద కాగితం తీశారు. ఆవూళ్ళో అంకిరెడ్డి నూటపదారు యేశాడనిన్నీ యీవూళ్లో యీరెడ్డి యిన్నూటపదా రేశాడనిన్నీ తెగరోదన మెట్టారు. కాగితంమీద చందా యేసినంతమాత్రాన బాధించదనిన్నీ పలితపలం లేపదే పర్యోజనం లేదనిన్నీ యీమద్దె చెన్నాపట్టం యెలితే బట్టతలపీడ రోకాయన చెప్పాడు. ఆయన అలాంటివి చాలా నేశాడంట. అయితే ఆయనకూడా యీ సొరాజ్యంలో వుండాడో లేడో నాకు తెలదు. ఈయన అన్నదమ్ములజమీందార్ల మధ్య లడయిపెట్టి నలభయివేలు లాగాడంట బాబూ! ఆయన సేహితులెవరూ యిక్కడ లేరు గందా! తంటామాట. మా యింట్లో యినపపెట్టె తాళంచెవి మావోడిదగ్గరే వుంటుంది. ఆ మొయిని ఆడు కటిక్కన పెట్టెతాళం తీసి కాగితంమీ దేసిన నూటపదారు రూపాయలున్నూ, తెల్లని బిళ్ళకుడుములు లాంటి వెండి రూపాయలు— మట్టుకొచ్చి ఆళ్ళముంగ లెట్టాడు. ఆళ్ళందరూ కలిసి "వందేమాతరం-సుబ్బిరెడ్డికీ జై! మహాత్మా గాంధికీ జై!" అని వొక్కపెట్టున గోల మెట్టారు. ఇక యేమనకుంటే యేముంది? ఆళ్ళచేతులలో చిక్కినడబ్బు ఆళ్ళు మళ్లీ

యిస్తారా— అళ్ళు ఆరుగురూ అచ్చట పాణాలయినా యిడు స్తారుగాని! ఏం పిచ్చిమాట! నాలుగొందలు దాకా కాగితం మీాద వేశారు. తరువాత యేఁవయిందో నాకు తెలదు. అయితే సొరాజ్యపోళ్ళమోటారు కారు యీాడ యీాయాల యేల మేత్తారట, సూడాల తమాషా, నే నక్కడే అనుకున్నాను, యిందతా వుళ్ళక్కురా బాబూ—అని. ఒరే! నరసారెడ్డీ! ఆ యేలటోడు యీాడే సుమా! అరెరెరె! ఎంత సమత్కారం సేశాడురా అయేల!

(ప్రవేశము:—కపట మహాశయుఁడు)

కపట—ఏమీా! ఇచ్చట యీారోజున కాంగ్రెసు సంఘముయొక్క మోటారుకారును నిర్ణయింప బోవుచున్నారా? ఈ యేలము నిచ్చట జరుపుటకీ స్థలముయొక్క యజమానుని యుత్తరువును దీసికొని యున్నారా? ఏమి మోటారు కార్లు! ఎచ్చట జూచినను యివియే! కారు పాతదైపోయినది; నలుగు డెక్కువ. వెయ్యి రూపాయలుకూడా వస్తుందో రాదో అని అనుమానము.

నరసారెడ్డి—తామందరు కాంగ్రెసు సంఘముతో సంబంధించిన వారలే గదా! మొన్నటివరకును యీా కారుపైన ప్రచారమును సలిపినవారలే గదా! ఇట్టి మోటిపలుకులు పలుకుట మీాకు ధర్మమా?

కపట—అందులో నున్న నరకు అది. నీ వేమి చేస్తావు? నే నేమి చేస్తాను?

నరసా—ఈ కారుయొక్క చరిత్రను వర్ణించెదను - వినుడు.

సీ॥ దేశభక్తులతోడ ♦ దిశలెల్లఁ గుమ్మరి
ధన రాసు లిడిన వా♦హనము యిదియె
ఎండవానలకును ♦ యిసుమంత వెఱువక
బల్లెలఁ బరువిడ్డ ♦ బండి యిదియె
వక్తల స్త్వైర్యొందు ♦ వాక్సింహముల నంత
రిక్షమున్ గొనినట్టి ♦ పక్షి యిదియె

కపటయ్య యిత్యాది ♦ కాపురుషుల కెల్ల
నత్యంత ప్రియమగు ♦ నరద మిదియె
గీ॥ కాలగతి బట్టి యిటు దీని ♦ గ్రయము జూడ
వలసివచ్చె సుజనులార! ♦ వంత గనక
వచ్చె దేశాభిమానంబు ♦ వరలునట్లు
గొనుడు మీరలు దీనిని ♦ ఘనతమొప్ప.

కపట—నీ వర్ణనలకే డబ్బు యిచ్చేవాఁ డెవ్వఁడును లేడు.

నరసా—మీ యుపన్యాసాలకు డబ్బు యిచ్చియుండ లేదా ?

కపట—మా యింట్లో యీమధ్య కాఫీ బాగా లగాయించినావులే. దాని నిషా కాబోలు యిది !

నరసా—కాఫీ నిషా కాదు. నల్లమందు పిచ్చి.

కపట—నేను నల్లమందు వేసుకుంటే నీ సొమ్మేమి పోయిందిరా ?

(నరసారెడ్డిని గొట్టబోవును; సుబ్బిరెడ్డి వదలించును.)

నరసా—ఎల్లకాలమును యొకేమోస్తరుగా నుండునా? నీ దాసుఁడ ననుకొంటివా? (తనలో) ఈ మహానీయుఁడు పలికిన పలుకుల పిమ్మట సందరకును ఉత్సాహము తగ్గినట్లున్నది. (ప్రకాశముగా) కాంగ్రెసువారి పాట వెయ్యిరూపాయలు. (కొంచె మాగి) ఎవరును పలుకుట లేదు. పాట మొత్తమును తగ్గించి చూచెదను. కాంగ్రెసువారి పాట 800 రూపాయలు. ఒకటోసారి - రెండోసారి - పాడండి చూస్తా రేమిటి?

(ప్రవేశము : నారాయణమూర్తి)

కపట—ఒరే నారాయణమూర్తీ! ఊరుకుంటా వేమి? పాడు.

నారా—805 రూపాయలు.

కపట—ఇక తొందర పడబోకు! ఆగు.

నరసా—మూడోసారి. నారాయణమూర్తిగారి పాట 805 రూపాయలు. పైకము కట్టి కారును తీసికొనపొండు. హీనము 1,500

రూపాయలైనను వచ్చు ననుకొన్న కారునకు 805 రూపాయలు వచ్చుట కష్టమైనది. దేశమునకు చెడ్డదినములు సంప్రాప్తమైనవి. ఏమి చేస్తాము!

(యవనిక జారును)

చతుర్థాంకము : చతుర్థరంగము.

(రంగము :- గృహము; ప్రవేశము - యథార్థశాస్త్రి, రామదాసు)

రామ—శాస్త్రిగారూ! మనవాడొక నిధనముగా ఛాట్ పనికూడా చేస్తూయున్నాడు సుమండీ! ఈ ఛాట్లు పార్టీలదగ్గర డబ్బులాగడమే కాకుండా ప్లీడర్లదగ్గర కూడా భాగం దీసుకుంటారు. మన తమిళసోదరుడు "దుడ్డు వరద్దా పారతు కోణం" అంటాడు. ఆ తమిళదేశం వాసన మనకును బాగాసోకింది ఈఅరవ మాటలకు అర్థమేమనగా "యెల్లప్పుడును పైసావచ్చేమార్గమే చూచుకోవాలి" అన్నమాట. ఇటువంటి ధనార్జనవ్యూహములలో దిగితే యొకప్పుడు చిక్కువచ్చినను రావచ్చును.

రామ—ఎవఁడు చెప్పగలఁడు! సాక్షాత్ వేలువిడచిన మా మేనత్త కుమారుని బావమరదికి పెత్తండ్రి కొడుకు పినతల్లికి ఆడబిడ్డ కుమార్తె పెనిమిటి యున్నాఁడే ఆ వెంకటేశ్వర్లు - అలాంటి జగజ్జంత్రీగాఁడు యీరాజధానిలో యింకొకఁ డున్నాఁడా? అలాంటివాడు కూడా జెయిలుకు వెళ్ళడానికి సిద్ధమై చిట్టచివరకు ఒక లక్షరూపాయలు కర్చుపెట్టగా చావుతప్పి కన్నులొట్టపోయింది. సాంఘికవ్యవహారా లేలాగున్నాయి, బాబయ్యా!

యథార్థ—ఇప్పుఁడు తద్దినాలు పెట్టడమే మూసివేశారు. పెండ్లిళ్లు ఒక్కరోజుతోనే సరిపుచ్చుకుంటున్నారు. పైగా—అందరూ రజస్వలానంతర వివాహాలు చేస్తున్నారుగాని ఆసంగతిని ప్రకటించకుండా గోడమీద పిల్లివాటంగా జరుపుతున్నారు. ఎవరో పేరు ప్రతిష్ఠలకు తంటాలు పడేవాళ్లు తప్ప తక్కిన వాళ్ళందరున్నూ బ్రాహ్మణ సంభావనలకు సున్నంపెట్టినారు.

మా లాయరుగారు తన తండ్రి తద్దినమునకు బావనయ్యలను పెట్టుకొమ్మని తాను కోర్టుకు వెళ్ళిపోయ్యేవాడు.

రామ—మన దేశభక్తునుగారి యింట్లో కార్యాలెప్పుడు? బాబూ!

యథార్థ—ఉపనయనం నిన్ననే ప్రాక్సీమీదుగా కాని జరిగింది. ఆ విధంగా జరిగించుకొమ్మని కలకత్తానుండి ఆయనే టెలిగ్రాం యిచ్చాడట. ప్రాక్సీ అనగా కార్యం చెయ్యడానికి యింకొకరికి అధికార మిచ్చాడన్నమాట. మరెవరో భార్యభర్తలు పీటలమీద కూర్చుండి తంతు జరిపిస్తారు.

రామ—లాలో ఆవిధంగా చెల్లునా?

యథార్థ—లా యెవడికి కావాలి? ఇక వివాహమా—నేడో రేపో జరుగనైయున్నది. కట్నాలు మాత్రం దొడ్డిదారిని పుచ్చుకుంటారట. అనగా ఆడవాళ్లూ ఆడవాళ్లూ యీ సంగతిని సరిపుచ్చుకుంటారన్నమాట.

రామ—అయితే యీమధ్య నెవరు బాబూ! ఒక దేశభక్తుడు తాను రజస్వలానంతర వివాహం చేసుకున్నట్లు డాక్టరు సర్టిఫికెట్టును పుచ్చుకున్నాడట నిజమేనా?

యథార్థ—మన దేశభక్తులలో నొకడే! ఏమిచెప్పను! ఎవడేమి అల్లరి చేస్తాడో అను భయంచేత యీ దొంగ సర్టిఫికెట్టును పొంది దగ్గర పెట్టుకున్నాడు. పోనీ- నిజమైన రజస్వలానంతర వివాహమో విధవావివాహమో చేసుకుందామంటే, యిందులకు ఆ దేవాంతకుడు- తండ్రిగారు- యొప్పుకొనలేదు. పైగా, ఆయన తనస్వార్జితంలో దమ్మిడీ భాగంకూడా యీతనికి యివ్వనన్నాడు అందుచేత యీ నాటకమంతా జరపవలసివచ్చింది. ప్రపంచమంతా పైసాతోనే యున్నది. ఈ కారణంచేత యీ శూర నాయకుడు రెండుసంవత్సరాల వరకూ మహాసభలలో ముఖం చాటు వేశాడు.

రాము— ఇటువంటి పప్పురావుల్లు అందరూ - మేమూ దేశభక్తుల మంటూ- నాయకుల మంటూ- ముందుకు రావడ మెందులకు? ఏ మూలనో పడియుంటే వీళ్ళసంగతి అడిగేవా డుండడు గదా!

యథార్థ—ఏమూలనో కూర్చుంటే వీళ్ళముఖం మెవడుచూస్తాడు? వీళ్ల కెవడైనా ఒకదమ్మిడీ నైనా బిచ్చమిస్తాడా? ఈ వేషంమీద నైతే వేలో లక్షలో వసూలు చేయవచ్చును. అందులో తిన్నంత తినవచ్చును. దేశమంతా తిరుగవచ్చును. మేడలూ మిద్దెలూ కట్టించుకోవచ్చును. కపటమహాశయుడే యిటువచ్చుచున్నాడు. ఏదియో దీర్ఘాలోచనలో నున్నట్లున్నాడు. మనమీ ప్రక్క నుండి యీతని వైఖరిని పరీక్షింతము.

(ఇరువురును నిష్క్రమింతురు)

---

చతుర్థాంకము—పంచమ రంగము.

(ప్రవేశము : కపట మహాశయుడు)

కపట—(స్వగతము) అహంభావరావునకు మూడవేల నప్పుఇచ్చితిని. దైవికరావునకు నిత్యమును నాప్రాపకమును గనబరచుచునే యుంటిని. అవివేకుడగు మన మూర్తికి అయిదువేలు వడ్డీ కిచ్చితిని. ఇది తిరిగివచ్చునో రాదో యను సంశయముగా నున్నది. కాని ఆతని అర్థప్రాణము లన్నియు మన చేతిలోనే యున్నవి. సూర్యారావున కయిదువేలు అప్పింప్పించితిని. ఇది మొదటలోనే సున్న యనుకొన్నదే! కాని, రాజనీతి ననుసరించి అతనికి సహాయము చేయించవలసి వచ్చినది. లేకపోతే మనలను మెక్కడపడితే అక్కడ యేకుతాడు; వార్తాపత్రికలలో వ్రాస్తాడు. పత్రిక లున్నవాళ్ళ నందరను ముందుగా బంధించవలెను. ఇట్టివాని కొక్కనికి ముప్పదివేల నిప్పించితిని. నాపైన బ్రహ్మదేవు డంతటివా డాతని పత్రికకు వ్రాసినను ఒక నాతను బ్రకటింపడు. కొందరు నేనన్న భయముచే నా

వైపునకే సరిగా జూడలేరు. లాయర్లమనుకుంటారు. వీళ్ళంత పిరికివాళ్ళను నే నెచ్చటను జూడలేదు. నా దుర్మార్గముల గూర్చి చెప్పుటకైనను వీరలు భయపడుచుందురు. వీరలందరలో గొందర బంగారు గొలుసులతోను గొందర సినుపగొలుసులతో డను గట్టివైచితిని ఇక నెవడు నాపై వ్రేలెత్తి చూపగలడు? నా వాక్కునందు సరస్వతి యున్నదని జ్యోతిష శాస్త్రజ్ఞుడు చెప్పి యున్నాడు. కాని, సాముద్రిక శాస్త్రజ్ఞుడు నాకు చెఱసాల బంధనయోగ మున్నట్లు చెప్పినాడు. అయ్యది రాచకీయసంబంధమో లేక వ్యవహారసంబంధమో చెప్పజాల నన్నాడు. మొదటి తరగతికి సంబంధించినదే యైనచో మన మించుకయును భయపడవలసిన పనిలేదు. అది మనకీర్తికి తోడ్పడునదే. ఏదైనను, మన సంపాదన ఆరుఅంకెలకు మించియున్నపుడు మనము బెంగపెట్టుకొన నించుకయును గారణము కనబడదు. నా స్వగేహము నెవరును పసియుండలేదు గదా! ఎవరుగా అక్కడ? రామా! రాముడూ! రామన్నా!

(నేపథ్యమున)

ఇచ్చట రామన్న లేడు స్వామీ! ఎవరో యిద్దరు మనుష్యులు సూత్రము మీగది కిటికీయొద్ద నింతవరకును పొంచుండి యుండి యిప్పుడే నిష్క్రమించినారు.

కపట—ఎంతపని జరిగినది! కానిమ్ము. జరిగినదాని కిప్పుడు వగచి యేమి ప్రయోజనము?

(యవనిక జారును)

# కపటదేశభక్త పట్టాభిషేకము.

## పంచమాంకము

### ప్రథమ రంగము.

[ రంగము : గృహము; ప్రవేశము; కపటమహాశయుండు, దైవికరావు, కరటకశర్మ ]

కపట—దైవికరావుగారూ! నారాయణశర్మకు నేను జేసియున్న మహోపకారమునకై యాతఁడు దశసహస్రములో 'దో' సహస్రమైనను యిచ్చుననుకొంటిని గాని యాతఁ డొక బంగారు వాచి గొలుసును నూరు రూపాయల నిచ్చునప్పటికి మా పెద్దలును యతని పెద్దలును యేయే లోకములనుండియో దిగివచ్చిరి. ఇక నెవనికిని బ్రతిఫలము నిర్ణయించకొనకుండ నెట్టి కార్యమును జేయరాదు.

దైవిక—అతని వారలు గూడఁ దోడ్పడుటచేతనే నీ సహాయము పయోగించెను; లేనిచో నీ సహాయము నిష్ప్రయోజనమై యుండెడిది.

కపట—దాని సంగతి పోనిమ్ము. మిత్రమా! ధనార్జనకుఁ దేలికగు మార్గము లేమైన నీకుఁ దోచునెడలఁ దెలుపుము.

దైవిక—నీకు డబ్బుపిచ్చి బాగుగాఁ బట్టినట్లున్నది.

కపట—"ధనమూల మిదం జగత్" అన్నారు. స్వరాజ్యసంఘములో పదివేల రూపాయల నెద్దియో మసిపూసి ఖర్చువ్రాసి మనవానికి వచ్చిన చిక్కును దీర్చకపోతే యేమయ్యెడిది!

ఆ మళయాళం అప్పయ్యను బట్టుకొని ఆ ఆడిటరు రిపోర్టును తగులబెట్టించి యింకొక రిపోర్టును వ్రాయించకపోతే మన సంఘమూ మనమూ యేమైపోయ్యేవాళ్ళము! ఏ సంఘమై నను సరియే—నాయింటిలో కుర్చీ యుంచితే అద్దె—బల్ల యుంచితే అద్దె—అలమారు యుంచితే అద్దె—యిట్లు అద్దెల నెవఁడేనాడు సంపాదించఁ గలిగెను! కరటకశాస్త్రి పేరట స్వదేశీప్రచారమునకై ఖర్చువ్రాసిన మూఁడువందల రూపాయలను గురించి ప్రశ్నించుచు రంగూనునుండి యా నారాయణమూర్తి యొక యుత్తరమును వ్రాసినాఁడు శాస్త్రి చీమ తలకాయ యంత పనియైనను జేయకపోవుట మూలమున నిట్టి చిక్కు తటస్థించినది. ఇటువంటి వెవ్వరయో విధవ తగాయిదాలు వచ్చుచుండుటచేతనే మన పరువంతయును గంగలో గలియుచున్నది. పైగా మనశత్రువులకు మనము భయపడ వలసి వచ్చుచుండును.

(ప్రవేశము : ఇద్దరు బ్రాహ్మణ బాలురు)

కపట—ఎవరయ్యా మీరు? రామాయణములోఁ బిడకల వేట్లాట వతుగా వచ్చినారు!

ఒకరు—మేము కవల కవులము.

కపట—అయితే యేమంటారు?

ఒకరు—మేము చెప్పఁబోవు ఆశుకవిత్వ పద్యములలో మా యిరువుర భావములును జోడుగుఱ్ఱములు ఖదం నడచినట్లన్యోన్యతను వహించి యుండును. అందుచే మేము కవలకవులనఁబడుదుము. మాయొక్క ప్రజ్ఞను గొంతవరకుఁ దమకుఁ గనబరచ నుద్దేశించి వచ్చినారము.

కపట—మీ నామములు?

ఒకరు—మమ్ము కుశలవకవు లందురు.

కపట—అయితే - మీరు కవులా? కందపద్యములను జెప్పఁగలరా?

కుశు—క॥ కందము జెప్పినఁ గానియుఁ । జెందరు కవిబిరుదమంచుఁ ♦ జెప్పుదురు పెద్దల్
ఎందులకును మంచిదనుచుఁ । గందములే నినుస్తుతింపఁ ♦ గందుము ప్రభువా!

కపట—ఈ సోదెపద్యా లెవడికి కావాలి? నే నూరకే అన్నాను.

లవు—క॥ చెప్పుదు నేఁ బద్యంబులఁ । జెప్పినదియుఁ జెప్పకుండఁ ♦ జెలువపురీతిన్
మెప్పును వడయుట యెట్లగుఁ । జెప్పెడి దదినీవు వినకఁ ♦ జెవిటినిబోలన్.

కపట—వెధవ పద్యాలలోకి అప్పుడే దిగారూ! కవులకుండే రోగమే యిది.

కుశు—క॥ వెధవని బలికెదుగా నీ । కథలను మే మెఱుఁగమంచుఁ ♦ గంటివొ నీలో,
"నధములలో నీ వౌదువు । ప్రథముఁడ" వనిమాకుదెలియుఁ ♦ బ్రప్రథమమునన్.

లవు—క॥ కొందరు వెధవలు నీవలె । నందందుల నెగిరిపడియు ♦ నరిగిరి భువినుం
డందులఁబోలియు నీవును । జెందఁగ నేలనో గరువము ♦ చెప్పుము కోరీ!

కపట—రాముడూ! వీళ్ళసంగతి యేమిటో కనుక్కోవాలి, రారా (తనలో) ఓహో! మనసంగ తెలిసియుండియే పిల్లలు లాటీకఱ్ఱలతో వచ్చారు. కాబట్టి కొట్లాటలోనికి దిగితే మనకు శృంగభంగమే.

కుశు—క॥ రాముఁడు యన రాముఁ డగునె । నీమనుమలే నట్టివాని ♦ నిరతము బిలగన్
భీముఁడు యనఁ బలుఁడు యగునె । సోముఁడు యనఁ జంద్రుఁడగునె ♦
సొగసున నెవడున్.

లవు—క॥ రావణుఁడవో మతి యామై । రావణుఁడవో నీదు జన్మ ♦ రాసిని బూర్వం
బావగ నీగతి గానిచో । నీవిటు దుష్టతఁ గంగ ♦ నేర్తువె కుమతీ!

కపట—నేను కుమతినైతే మీరు సుమతులా? జాగ్రత! పెద్దమనిషి తరహాగా మాట్లాడండి.

కుశు—క॥ సుమతులుగల రీభువి మతిఁ । గుమతులుగల రా సుమతుల ♦ కుమతుల భేదము
సమతను దెలియఁగఁ గష్టము । విమతులు నున్నారు గాదె ♦ విశ్వమునందున్.

లవు—క॥ సుమతులు రాణింప భువిని । కుమతులు వెలవెలబోవుచునుందురు ♦ సుచ్ఛితబుద్ధిన్
సుమతులు వెలుఁగును బోలుచుఁ । గుమతులు చీకటిని బోలు ♦ గుర్తునుగనుమా.

కపట—చీకటివలనఁ బ్రయోజనము లేదా?

కుశు—క॥ చీకటి శేకుండి జగము। చీకటియే యన నెఱుఁగమిఁ ♦ జీకటి వేళన్
యాకసమునఁ గను వింతల। నే కనుఁ గనంగఁజాలుఁ ♦ నిద్దరలోనన్॥

లవు—క॥ చీకటి ప్రియమగు గూబకుఁ। జీకటియే ప్రియము జార ♦ శిఖచోరులకున్
జీకటి జంబుక ప్రియమగుఁ। జీకటి వెంగన్న నొకటె ♦ ఛీఛీ నీకున్॥

కపట—ఏ వెధవల్లురా అల్లుళ్ళలాగు వచ్చారు!

కుశు—క॥ అల్లునకు బిల్లు నిచ్చియుఁ। బిల్లును సేయంగ నేమి ♦ బిజినెస్ కాదా!
కల్లును ద్రావినవానికి। నల్లులు గుట్టినవి యనఁగ ♦ నగరే భువిలోన్॥

కపట—నేను అల్లునికి బిల్లుచేస్తే మీ సొమ్మేం పోయిందిరా? ఏమి టోయి యీ అల్లరి? దైవికరావు! చూస్తావేమి?

లవు—క॥ ధనమే నీ నిజదైవము। ధనమే తలిదండ్రి నీకు ♦ ధనమగు సతియున్
ధనమే నీమిత్రుఁడు యిం। ధనమే నీవాంఛఁదీర్చు ♦ ధరలోనింకన్॥

కపట—మీ లెక్క యేమిటి? మహాత్మాగాంధీ అంతవాఁడు నన్ను మెచ్చుకున్నాఁడు.

కుశు—క॥ గాంధితోఁ బొసగుట నీవును। గాంధింతటి వాఁడవంచు ♦ గర్వము పడరా
దంధుఁడవే నీ వౌగు న। దాంధత్వము నినువహింప ♦ నద్దము దిగటున్.

కపట—శాస్త్రీ! ఎక్కడున్నావోయి! ఈ ధోరణి ఆగేటట్లు లేదు.

లవు—క॥ శాస్త్రము జదువని వాఁడను। శాస్త్రుని దిరుగము నుగనఁగ ♦ శాస్త్రము గన్నా
శాస్త్రియు శాస్త్రము గానఁగను। శాస్త్రుఁడో యశాస్త్రి యొకఁడో ♦ సరి దెలుపెట్లో.

కపట—శాస్త్రీ! నీమీదకూడా వీళ్లు విఱగఁబడ్డారు. వీళ్ళ తస్సాగొయ్యా, కృష్ణబ్రహ్మం! నీ వేమైనావు? నీవైనా ముందుకు వచ్చి వీళ్ళకు బుద్ధి చెప్ప వేమి?

కుశు—క॥ ఎవ్వఁడు నీ దుష్టతఁగని। నివ్వెఱగందియును నీకుఁ ♦ జేర్పడో బుద్ధిన్
అవ్వాఁడు కృష్ణుఁడైనను ♦ గవ్వడియే యైననేమి ♦ గాల్పనె భువిలోన్.

కపట—ఆ అహంభావఁడైనా యుంటే యేదో జవాబు చెప్పేవాఁడు. అత డుంటే యీవిధముగాఁ జూస్తూ యూర కుండేవాఁడు కాఁడు సుమా.

కుశు—క॥ తమసిని యాతఁడెబుషి యను। భ్రమతను యోన్మాళు లిలను ♦ భరియింత్రు జనుల్
శ్రమతో నీ వటు బొగడిన। గ్రమతను గను దెరువకుండె ♦ కల్లఁబ్రజలున్!

లవు—క॥ బడిపంతులు బలెయనుచును। నడవడిసరిలేనివాని ♦ నలువురుబాగడఁగ్
బడిపిల్లలు సరినడతను । నడతురు యనుకొనుటలెంత ♦ నగవులు గావే!

కపట—వీళ్లు ఆ మహానుభావునికే సున్నం పెడుతున్నారు. పిల్లుల లాగ మెల్లగాఁ బ్రవేశించి వీళ్లు యెంత అల్లరి చేస్తూ వున్నారు రా బాబూ!

కుశు—క॥ పిల్లియు రుద్రాక్షలఁగొని । పల్లెఁ దత్వంపుబోధఁ ♦ బటిమతో సేయుఁగ్
యెల్లరు నేమను కొందురో। యుల్లదెగతి నీదుబోధ ♦ యయ్యెనుగుమతీ!

లవు—క॥ పిల్లికి రొయ్యలమొలత్రా । డల్లియుఁగట్టంగ నెట్లొ ♦ యాగతి నీ వా
యల్లిక ఖద్దరు పేరున। బల్లిదుఁడ వనుచు ధనమును ♦ బడయుదె కుమతీ!

కపట—ఈ మహాకవులు కట్టినది ఖద్దరే నటోయి! దైవికరావు! ఆ సంగతిపు మాందు కనుక్కో.

కుశు—క॥ ఖద్దరుగట్టిన యంతనె । శుద్ధపు మన సెట్లుగచ్చు ♦ శుభతను నీకున్
యిద్ధర మోసము సేయరె । ఖద్దరు ధారులను జూడఁ ♦ బటుతఁగనుచుఁగ్.

లవు—క॥ ఖద్దరు గట్టినివానితో । వద్దుర మాటాడుటంచు ♦ వారించియు నా
ఖద్దరు ధారులు విస్కీ । పద్ధతివారలతోఁ గలయు ♦ బాగే కృష్ణా!

కపట—(దైవికరావు వైపుకుఁ దిరిగి) వ్యవహారం బాగా ముదురుతూంది. కరటకశాస్త్రీ! నీవుకూడా యూరకున్నావేమి? ఆ దమనకుఁ డేమైనాడు?

కుశు—క కరటక దమనకులిద్దరు । వరుసగ నీయొద్దఁ జేరి ♦ వర్ణింపుచు నీ
చరితమునినుఁ గొంపేఁగూర్చ। మరపున మురియుదు వదేలొ ♦ మదిలో నీవుఁగ్.

లవు—క॥ కామినికోలతఁ జిక్కియు । నీమది యా కాంచనంపు ♦ నిత్యత గనగన్
యేమందు నీమగల్వము । నిమ్మహిఁ బగ్గములు గలవె ♦ యికనిను బట్టన్!

కపట—మీకు వితర్కము మండిపోను! మా దేశభక్తుల మీద పట్టించారేమిటిరా?

కుశు—క॥ దేశమె నా యాశయమని। యాశనుగొని ధనముగూర్చి ♦ యైహికవృత్తిన్
దేశపుభక్తుఁడ ననుచును । దేశము నాశంబుఁజేయఁ ♦ దెరవే కుమతీ!

లవు—క॥ పిల్లెమ్మ కండ్లుమూసికొ । గొల్లమ్మల యిండ్లపాలు ♦ గొల్లగఁ ద్రావన్
బుల్లెమ్మ జూడదనుకొను । టెల్లయుఁ గల్లగునుగాదె ♦ యిలలోఁగుమతీ!

కపట—మీకవులను యీదినములలో మన్నించేవాఁడెవఁడు? మా సంపద యున్నా మా గౌరవమున్నా మీకున్నదా ?

కుశు—క॥ సంపద యిచ్చును గౌరవ । మింపుగ నిల్లంతవాస ♦ నేర్పడఁ దాగన్
జంపిన ధనమును, లోభుల । కొంపలు గూల్చినను, వాని ♦ గొలతురు కుమతీ!

లవు—క॥ పుట్టిరి యెందరో రాజులు । కట్టిరివా రిందుఁబోలి ♦ ఘనహర్మ్యమ్ముల్
గిట్టరె వా రిపుడుగలరె! । కట్టా! ధనమున్న నీకుఁ ♦ గర్వమె కుమతీ!

కపట—ఈప్రపంచమంతయు ధనముతోనే యున్నది. ధనమున్నవారికే భోగభాగ్యములు లేనివారికే మున్నది? వడ్డీలు, కమిషనులు వస్తూవుంటేనే కేవలము రంగడువలె నుండవచ్చును.

కుశు—క॥ రంగఁడ నాకేమనుచును । భంగము సేయంగఁ గటికిపాపిని బోలన్
బొంగునె వానైశ్వర్యము! । గొంగలిగతి కాదె వాని ♦ గొంకకత్వరలోన్.

లవు—క॥ భోగివొ జోగివొ రోగివొ । యోగిని నేననుచుఁ జెప్ప ♦ నోర్తురె జనముల్!
కొంగలి లింగనిమోమున । సెంగిలిబూడిదను బూయ ♦ నీశ్వరుఁడగునే!

కుశు—క॥ అల్పుఁడగు నీవు నెత్తిరి వేల్పనిగుణ మెట్లువచ్చు ♦ వేయఁగఁ బుతముల్
అల్పపు నీ బుద్ధిపుడును । దల్పగు నీ చదువుసంధ్య ♦ దర్పము కుమతీ!

కపట—ఆ దంభసంస్కారరావైనా యుంటే కొంచెము దబాయించేవాఁడేమో!

కుశు—క॥ దేవస్థానపుస్పర్థల । జేవతోఁ గొల్పుచును నీవుఁ ♦ జెలియై యెపుడున్
యావతోఁ దిరిగెడి దంభుని । కావగ దగదంచుఁ బల్కువేలనో కుమతీ!

కపట—ఆ మునిముచ్చుల రాయఁడుంటే కందపద్యమో పెండలం పద్యమో యేదైనా యొకటి చెప్పేవాఁడేమో!

లవు—క॥ అప్పులో బాధ్యత "నయి" యని । పప్పులో భాగముకుఁ బారు ♦ భారతభర్తన్
యొప్పుగఁ బిల్చియుఁ మ్రుచ్చా! తప్పుడుపని యిదయటంచుఁ ♦ దగ దేదెల్పన్!

కపట—సజ్జనులమగు మామీఁద కుమకుచున్నారేమి కర్మము!

కుశు—క॥ సజ్జనుఁడనఁ జీకటింటి । పజ్జను దివిపెట్టినటులఁ ♦ బ్రభ గనుచుండున్
దుర్జనుఁడనఁగను సత్యపు । వర్జితుఁడై మెలగకుంట ♦ వశమే కుమతీ!

కపట—ఈ పుట్టినవాళ్ళందరున్నూ యెప్పుడో యొకప్పుడు చచ్చి పొయ్యేవాళ్ళే! ఈకాస్సేపట్లోనూ యీ కవిత్వా లెందుకు యీ గ్రంథా లెందుకు?

కుశ—క॥ పుట్టితివి గిట్టనుంటివి । పుట్టుదువిక నెన్నిసార్లొ ♦ పూర్వపు కర్మల్
బుట్టదెసుక్కృయముఁ బంధియముఁ । బుట్టుక సార్థకము సేయుఁ ♦ బూనుము కుమతీ!

లవ—క॥ చింతల కాలయమగు నీ । వింతల భువిరాజ్యమందు విషపుగతులన్
వంతలఁ దీర్పంగ వెలుఁగు । కొంతుల నిచ్చెడివి గ్రంథ ♦ ఘనులే కుమతీ !

కపట—శంకర, వంకర, సుంకర— యీ పదములన్నీ వచ్చేటట్లు యొక పద్యమును చెప్పండి. చూతాము.

కుశ—క॥ శంకరనాముఁడు యొకతరి । వంకర గాంధికిని బెట్టి ♦ వక్రింపఁగ నా
సుంకర కొండాయ యొకఁడు । శంకింపక వాన్కుఁ జేసె ♦ శాంతిన్ కుమతీ !

కపట—బాగు. కాని, భీష్మాచార్యు లంతటివాఁడు నన్ను మర్యాద చేయుచుండగా మీరు నన్ను నేమనుకుంటే నేమి?

లవ—క॥ భీష్ముఁడవు నీవు యంచా । శ్లేష్మము దన్నెడియు వాని ♦ సేవించుటలన్
గ్రీష్మమున వర్షరీతిని । "దుష్మన్" కడపండి ధనము ♦ దూయువె కుమతీ!

కపట—మా శర్మను వర్ణింతురూ చూతాము!

కుశ—క॥ కొండంతఁ బిండిగొట్టగ । సండిటదేశమున కంచు ♦ నూగెడువాడున్
ఖండించు రాజనీతిని । దిండికి సర్కారు యొసఁగుఁ ♦ దెలివగు వరకున్.

కపట—శహబాష్! అయితే- మా నిజతత్వమును కనుక్కు నేవాళ్ళు యున్నారని చెప్పవచ్చును గాని యే మారుమూలనో పలుకు యీకవుల యరణ్యరోదన మెవరు వింటారు?

కుశ—క॥ విదియనుగనకున చంద్రుఁడు । తదియను దనయంతఁ గాంచుఁ ♦ దప్పక భువిన్
జదలను యానాఁడు గనక । చెదరిన బ్రహ్మాండ మెల్లఁ ♦ జెదరదె కుమతీ!

లవ—క॥ దుష్టుఁడవు నీవు యటులైన । దృష్టిని బడకుండ నెట్లు ♦ దాఁకొనఁగల వా
యష్టమశని నినుఁబట్టఁగ । సృష్టిని గనుచుండు నీ ద ♦ సత్యత కుమతీ!

కపట—(తనలో) మాటిమాటికీ పద్యాలే! గుండెలుపగిలి డొక్కలు బద్దలయ్యే పద్యాలు చదువుతున్నారు. వీళ్ళ అఘాయిత్యం కూలిపోనూ! (ప్రకాశముగా) మహాకవులారా! మీకవిత్వం

చాలా రమ్యంగానున్నది. రేపు సాయంకాల మొకసారి దయ చేయుడు.

కుశు—క॥ "చిత్రము చిత్రము"యనుచును।బత్తెముకై యాసపడియు "భళిరే"యని నీ
చిత్రము రంజిలఁ బలుకము, । వత్తుము రపున్న రేపె వదలము కుమతీ!

లవు—క॥ భువియందుఁ గలుఁగువింతలు । రవికిని గనకుండ నుండి ♦ రంజిలఁగల వా
కవికిని గానవింతలు । దివియందును గానరంచుఁ దెలియుము కుమతీ!

(కవులు నిష్క్రమింతురు)

కపట—వీళ్లెవళ్లో పిసుగులలాగు వచ్చి పడ్డారు అబ్బా! ఇప్పటికి యింతసేపటికి - వీళ్ళను వదల్చుకునేసరికి మాతాతలు దిగి వచ్చారు. మనము మనమే; కవులు కవులే. మన కపటనాటకమును జితింపచుటయందా కవికుండెడి సమర్థత మరియేరి కుండ గలదు! ఎంతచేసినను మహాకవుల కుండెడి గౌరవము మన కెట్లు రాగలదు? నేటికి యీ కాలక్షేపము చాలును.

(అందఱును నిష్క్రమింతురు)

---

## పంచమాంకము: ద్వితీయ రంగము.

(ప్రవేశము: రామదాసు.)

[పాట: బ్రహ్మంగారి తత్వం.]

1 చెట్టుక్రింద పుట్ట - పుట్టలో నాగన్న - పుట్టలో నాగన్న బుట్టలో కొచ్చినా - బుసు బుస్సు మంటాడుగా ॥బ్రహ్మం॥

2 స్వాదేశ మంటాడు - స్వారాజ్య మంటాడు - సొమ్ముతె మ్మంటాడు సొమ్మెల్ల వమ్మయ్యె - హొమ్మ హొ మ్మంటాడురా ॥బ్రహ్మం॥

3 దేశానికై నేను - దేహాన్ని యిస్తంచు - బిచ్చానికై వచ్చి - లచ్చలాదిగ లాగి - వెచ్చించువా - డౌకడురా ॥బ్రహ్మం॥

4 రాముని గుణములు - రవ్వంత లేకుండ - రాముడను నేనంచు - రణగుణ ధ్వనిసేయు - రాము డెట్లా వీడు రావణుం డౌనురా ॥బ్రహ్మం॥

5 కోతినమ్మెడివాడు - నాతి నమ్మెడి వాడు - నాతి కోతైతేను నా
గతేమనువాడు - నలుగురు నవ్వితే - నవ్వుకొమ్మంటారురా
॥బ్రహ్మం॥

6 పత్రికాముఖమునను - పాపిష్ఠి లేఖలను - బడసింపువా డొకడు -
భరతమాతకు వీడు - ప్రియపుత్రు - నంటాడురా ॥బ్రహ్మం॥

7 అప్పులో బాధ్యత - అరలేదు పోయుంచు - పప్పులో భాగముకు-
పరుగెత్తుకొస్తాడు-గీతబోధను వీడు-గొంతెత్తిచేస్తాడురా॥ బ్రహ్మం॥

(నిష్క్రమించును)

## పంచమాంకము : తృతీయరంగము

(ప్రవేశము : కపట మహాశయుడు, దైవికరావు)

కపట— పాట — సావేరిరాగము, అటతాళము.

కడుపు నొప్పిబాధ - అయ్యో - యమబాధ॥ (పల్లవి)

1 ఆకలిగన మెండు - అన్నితినగను యాస - తిన్నంతను గడుబాధ-
అన్నన్నా యీ - బాధను యెన్నతరము గాదూ ॥కడుపు॥

2 తెరలుగ వచ్చెడి బాధ - పొరలజేయు పెన్బాధ - పపరములోర్వని
బల్బాధ - వచ్చెప్రాణము - పోయ్యెప్రాణము - వారు వీరు మఱి-
యేరును నా వంతదీర్ప దరిరారు ॥కడుపు॥

3 మరణమె - నా - శరణమ్ము - మఱియా - మరణమన్న భయమ్ము-
మహినిక-నే-మనుదునొ చత్తునో - నా - మమతదీరు-టెట్లో॥ క ॥

(తనలో) అబ్బబ్బా! ఈ కడుపునొప్పి బాధను గురించి యెవనితోఁ జెప్పుకొందును! ఎందర భిషగ్వరుల నాశ్రయించితిని! అబ్బా! అయ్యో! ఇస్సీ! ఏమిపోట్లు పొడుచుచున్నవిరా బాబూ! ఈ బాధను సహించలేక యొకప్పుడేదైన విషమును ద్రావి యాత్మహత్య చేసికొందునా యని బుద్ధి వొడమచుండును. కాని, ప్రాణమున్న మఱల నెంత తీపి! ఈ వ్యామోహముల నన్నిటిని బలవన్మరణ సహాయమున విద

లించి పోవుటయుఁ గష్టమే యగుచున్నది. ధనము నా రెండు చేతులను సంపాదించితిని. ఆకలి యను అగ్నిహోత్రి జ్వాలవలె మండుచున్నది తినుట కానో రూరుచున్నది. పదార్థముల కా లోటులేదు. తింటి నా కడుపునొప్పిచే యమబాధ. ఆహా! పంచభక్ష్య పరమాన్నఫల మధ్యంబున దిక్కుమాలిన యీ కఱ వేర్పడినది గదా! ఏమి చేయువాఁడ! చేసికొనిన దనుభవించి తీరవలయు. చచ్చిన నేమి! చచ్చుటకును సిద్ధమై యుంటిని. ఓ మృత్యుదేవతా! నన్ను గొంపొమ్ము. నా దారాపుత్రాదుల కేమియు ధనలోపము లేకుండఁ జేసితిని. ఇంకేమి కావలయును!

ద్వైవిక—మిత్రమా! నీ వ్యాధికి దగు నౌషధమును సేవించుట లేదు. ఇంత బాధ నొందుచున్నపుడు బుచ్చుకొనదగు దివ్యౌషధ మొకటి గలదు. దానిని జెప్పెదను సేవింతువా?

కపట—ఈ విషయమున వైద్యరాజు లందరును దమతమ తలలఁ బ్రిద్దలుఁ గొట్టుకొనిరి. నీవా యికఁ నాఁకు జికిత్సఁజేయు వాఁడవు! అయినను జెప్పుము. వినియెద గాక!

ద్వైవిక—నీకు బాధ హెచ్చుగ గన్పించినపుడెల్లను నా భగవన్నామమును స్మరింపుము. అదియే నీ కాత్మశాంతి నిచ్చును.

కపట—నోటిమాటలకుఁ జింతకాయలు రాలునా? పిచ్చివాడా! ప్రపంచమునం దన్నిటికిని రాజని చెప్పదగిన యీ ధనమే నా బాధను దీర్పఁజాలక పోయినది. ఇఁక కంటికెన్నడును గనబడని యీ భగవంతుని నామ స్మరణయా నా బాధను దీర్చునది! మరణశాసనమును గూడ వ్రాసి నా యనంతర వారసులకు గయ్యాటములు లేకుండునటుల జేసితిని. స్వరాజ్య సంఘమెట్లు పోయిన నేమి? ఏదియో మనవాళ్ళ నలుగురకును జీవనము జరుగుననియు, మనకును గీర్తిదాయకముగను, పలుకుబడిగను, కొంత లాభకరముగను, నుండుననియు నీ వేళంబరమును బెట్టుకొంటిమి.

దైవిక—మిత్రమా! అధైర్యపడకుము. మెసీమాను దీసికొన్న గొంత తాత్కాలిక శాంతి కల్గునేమో! ఒకటి రెండు దినములు నిరాహారముగ నుండిన తగ్గునేమో!

కపట—జీర్ణాశయమునందు పుండుగా నేర్పడి అందలి అమ్లత్వమెక్కువై నపుడీ బాధ కలుగుచుండును; కేవలము నరములసంబంధమై యుండునేమో యని యొక అభిప్రాయము.

దైవిక—ఏదైనను మనోధైర్య మత్యావశ్యకము.

కపట—అది లేక మనము చేయునదేమున్నది? చలిగాలి అత్యధికముగా వీచుచున్నపుడు మన శరీరములే యద్దాని కలవాటు పడి బాధ నంతగా నందజాలవు. అటులనే మన మనస్సులును యీ బాధ కలవాటు పడుటచే నద్దాని భరింప శక్యముగనే యుండును. ఇదియే ప్రకృతియొక్క సహాయత్వము.

(యవనిక జారును)

పంచమాంకము : చతుర్థరంగము.

(ప్రవేశము : సెట్టి, దమనక పంతులు)

రంగము : కపటమహాశయుని మేడ.

సెట్టి—(పాట : హిందూస్తానీ కాఫీరాగము, రూపకతాళము)

అట్టురా - పెసరట్టురా - మటి - యొట్టురా - దీని - పట్టుగా-
దిన్నట్టివానికి - పుట్టురా - శూరత్వ మెంతో॥ పల్లవి॥

1. కురుపాండ - వులుమున్నా - పోరినయప్పుడు - తిన్నట్టి యట్టిదె-
నరిలేదు దీనికి - సత్యము గనరా॥ అటురా॥

2. వాలిని కోలను - గూలనేసిన యపుడు - శ్రీ-రాముడు -
సాపడ్డ - యట్టిదె - గనుమా॥ అట్టురా॥

3. భీముడు - యలనాడు - బకాసురుని జంప - భక్షించి చన్నట్టి-
యట్టిదె - యగురా॥ అట్టురా॥

దమ—సెట్టీ! పెసరట్లు యెలా గిస్తున్నావు?

సెట్టి—అట్టు అర్ధణా.

దమ—చాలా జాస్తీ ఖరీదు పెట్టావే!

సెట్టి—కుర్చీలూ బల్లలూ యేసి కూకోబెడితే అట్టు కణా యిస్తావే! ఇక్కడ యింటి కొచ్చి అర్ధణా అంటే యిట్లా యే...

దమ—మాట పూర్తిచేయి మణి!

సెట్టి—నీవంటి వాళ్ళకు మాటంతా చెప్పడ మెందుకు? కొంచెం అందిస్తే నీవే అర్ధం చేసుకుంటావు.

దమ—సెట్టీ! ఈ బేరంలో దినముకు యేం సంపాదిస్తావు?

సెట్టి—రోజు గడిస్తే అదే మాకు చాలును. నీకు మల్లే వేలూ లచ్చలూ గడిస్తామా? ఇలాటి మేడలు కడతామా? నాకు తెలియక అడుగుతాను గాని, యీ యింటి యజమానివి నీవే నంటయ్యా?

దమ—నేను కాదు. మా యజమాని లోపల వున్నాడు.

సెట్టి—అయితే, ఒకసంగతి అడుగుతాను; నీకు కోపం రాదు గదా!

దమ—పర్వాలేదు, అడుగు

సెట్టి—దచ్చినపు వీధిలో మాపెద్దమ్మ కొడుకుండాడు; యెఱుగుండావా?

దమ—పేరేమి?

సెట్టి—పేరెందుకులే! పెద్దసావుకారు నెరుగవంటయ్యా?

దమ—ఆ! ఎఱిగున్నాను తెలిసిందిలే.

సెట్టి—ఆయన్ను పెద్దోణ్ణి చేసింది మీబాపంతులే అని చెప్పుకుంటారు; నిజమేనా?

దమన—(స్వ) వీని కీ సంగతి కేమి ప్రత్యుత్తరము చెప్పినా తగాదా యే; కనుక సంభాషణను త్రిప్పి వేయవలయును. (ప్ర) అయితే, అసలు సంగతిని మన మిద్దరమున్నూ మరచిపోయాము.

సెట్టి—నాలు గట్లు యిమ్మన్నావా?

దమన—(స్వ) వీనిదగ్గర యిక అట్లు తీసికొనకపోతే తిట్లయినను తీసికొనక తప్పదు. (ప్ర) నాలు గట్లు యియ్యి.

సెట్టి—నీవు చాలా పెద్దమనిసి లాగు కనపడతావే?

దమన—వ్యవహారం సరిగా నడిచేటంతవరకూ అంతా పెద్దమనుష్యులే. (అట్లు తీసికొని ప్రైకము నిచ్చును.)

సెట్టి—దయుంచు, సామీ! పో యొస్తాను.

దమన—ఇదివరకు అనర్గళంగా డజను బొబ్బట్లను ఖామం చైనవాడు యిప్పుడు నాలుగు పెసరట్లకు పంక్తికిలించవలసి వచ్చినది. వయస్సు పైన బడ్డకొలదియు జీర్ణశక్తి తగ్గుతూ వుటుంది.

(ఇరువురును నిష్క్రమింతురు)

---

పంచమాంకము - పంచమరంగము.

[రంగము గృహము; కపటమహాశయుండు జ్వరపీడితు డగుచు, సంధిగుణము జనించి, మగతతోఁ బండుకొని యుండును]

(నేపథ్యమున)

అట్లు! పెసరట్లు! యేడి యేడి పెసరట్లు! స్వర్గానికి సూటిగా అందిచ్చే పెసరట్లు! అట్లు అర్ధణా.

కపట—దమనకా! వీథిలో యెవడో అఫిడవిట్లు అమ్ముతూవున్నట్లున్నాడు, పిలు, బేరం చెయ్యి.

దమన—మా అయ్యగారికి యీ సంధిగుణం పుట్టినతరువాత యేం తమాషా లైనా పలుకుచున్నాడు. ఇంతకూ దైవఘటన యేలా గున్నదో! ఈ మహారాజు యేం చేస్తే మన కేమి? తాను తింటున్నాడు. మనవంటివాళ్ళను నలుగురిని పోషి

స్తూవున్నాడు. ఎవరిని మోసం చేస్తే మన కేంటుకు? అయితే, ప్రతిదానిలోను సింహపు భాగము ఆయనది. నక్క భాగము మనది. ఎవని పాత్రం వానిది ఎక్కువ ఆశపడి యేమి లాభము?

కపట—దమనకా! మనము యేర్పరచిన ఆ జెమాజెట్టీలు—రామలక్ష్మణుల లాటివాళ్ళు—యెని. ఖాలీకాగిదాలమీద సంతకాలు చేయించుకొని వచ్చారోయి! వాటినన్నిటిని సమయం వచ్చిందంటే అఫిడవిట్ల క్రింద ఉపయోగించవచ్చును గదా. దమనకా! చెవిలోమాట (రహస్యముగా) మన యింట్లో యీశాన్యపుదిక్కు ఖజానాగదిలో నైరుతీమూల సొరుగుల అలమారుకు క్రిందుగా కుడివైపున దొంగ అరలో ఒక బ్రౌనుకాగిదపు సంచిలో వట్టిసంతకాలతో వున్న కొన్ని కాగిదాలున్నూ స్టాంపులున్నూ శ్మశానవీధిలోని మన స్నేహితుని యింటికి తీసుకునివెళ్ళి భద్రంగా దాచిపెట్టుమని యియ్యి. ఇంకా యిక్కడనే వున్నావా? ఈపనిని త్వరగా చెయ్యి; అడుగో! యెవరో క్రొత్తమనిషి వస్తూవున్నట్లున్నాడు. ఆలాగు తెల్లపోయి చూస్తావేమిటి?

దమన—(తనలో) ఈశాన్యం అంటే యేదిక్కో నైరుతీ అంటే యేదిక్కో నాకు సరిగా బోధపడకుండా వున్నది. పెద్దబాలశిక్ష తిరుగవెయ్యాలి. (ప్రకాశముగా) చిత్తం. ఈపనిని ఇప్పుడే చేస్తున్నాను.

కపట—ఈ వ్యవహారంలో మన మంతా ధర్మసంస్థాపనార్థం పని చేస్తూవున్నామని అందరకూ తెలుసునా? తెలియనివాళ్ళకు నువ్వు నచ్చేటట్లు చెప్పు.

దమన—నేను ఆలాగే చెప్పుతున్నాను. కాని, సుప్రసిద్ధులగు మన బక్కప్లీడరుగారు అబద్ధాలు చెప్పుమంటారండీ! అబద్ధాలు చెప్పితేనేగాని మనకార్యం సానుకూలం కాదంటూ వున్నారండీ!

అందువల్ల చిక్కు కలుగుతూ వున్నది. ఈ కారణంచేత నేను త్రిశంకు స్వర్గంలో వేళ్లాడవలసి వస్తూవున్నది.

కపట—నీకు ప్రపంచజ్ఞానం లేదోయి! చిలుకపలుకులు పలుక మంటే పలుకుతావు. ఉపన్యాసాలు యివ్వడానికీ ప్రపంచ జ్ఞానానికీ చాలా దూరం వున్నదోయి! నేను చెప్పినదంతా సీరియస్ (serious) గా తీసుకోబోకు. ధర్మరాజంతటివాడు అబద్ధ మాడాడు. శ్రీకృష్ణుడు పాండవులు ఓడిపోతూవుంటే నిజధర్మానికి వ్యతిరేకంగా భీష్మాచార్యులను తానే సంహరిస్తానని చక్రమును సంధించాడు. అటువంటివాళ్ళ ముందర మన మెంతటివాళ్ళము!

దమన—చిత్తం. (తనలో) అయ్యగారికి సుగతి మరల వస్తూవున్నట్లున్నది.

(యవనిక జారును)

---

పంచమాంకము - షష్ఠ రంగము.

[రంగము-గృహము; ప్రవేశము: కుబ్జ రాజకీయవేత్త]

కుబ్జ—కపటమహాశయుడు వ్యాధిగ్రస్తుడై మిగుల బాధ నందుచున్నాడు. సన్నిపాత జ్వరమని దేశీయ వైద్యులు చెప్పుచున్నారు. సంధిగుణము బూర్తిగ బ్రవేశించినది. ఇప్పటికి పది దినముల నుండి జ్వరతీవ్రత హెచ్చుగా నున్నది. ఎట్లుండ బోవునో యెవడును జెప్పలేకున్నాడు. భగవదేచ్ఛ యెద్దియో దెలియకున్నది. ఇట్టివార లెంద రెందరీ ప్రపంచమున బుట్టినప్పటి నుండియు మరణించి యుండలేదు!

"చనినారార్వురు చక్రవర్తులు మహీచక్రంబు బాలించి ధర్మనిరూఢి ప్లనినారు షోడశ మహారాజుల్మహేంద్రాభులై చనుచో వారలు మూటగట్టుకొని యైశ్వర్యంబు గొంపోయిరే! అనఘా! రాజ్యము లేల! వైభవము లేలా! ధర్మముల్ లేనిచో"

ఆహా! బలిచక్రవర్తీ! శహబాష్! శుక్రాచార్యులవారు నీకుఁ బ్రబోధము నిచ్చుచున్నను నీవాగ్దానము నెట్టి సత్యతతోఁ జెల్లించుకొంటివి! భారతవర్షమునం దిప్పటికిని నీ దాతృత్వమును జెప్పుకొనియే గదా మేమందరమును గర్వపడుచుందుము! అహో! కపటదేశభక్తా! వామనుం డను నొక చిరుపేద బ్రాహ్మణబాలుఁడు రాజ్యాధిపతియగు బలిచక్రవర్తి యంతటివాని బాతాళలోకమున కణగఁ ద్రొక్కుటను గంటివా? ఎంత చిన్నవారైనను యెట్టి బలీయులకు గుణపాఠమును బోధింపగలుగుదురో దృష్టాంతమును జూచియుంటివా? కావున నీ విజ్ఞాన బలమును గూర్చియు నీ ధన బలమును గూర్చియు గర్వము నందకుము!

మన కథానాయకుని వ్యాధి చికిత్సకై ఆంగ్లవైద్య విశారదులలో మూఁడు శిరస్సులు గలసి పనిచేయుచున్నవి. కోటీశ్వర శాస్త్రులుకూడ దూరమున నుండియే విచారించి పోవుచున్నాఁడు. కాని, ఆప్తులు, మిత్రులు, హితులు, సుహృదులు, స్నేహితులు, చెలికాండ్రు, బందుగులు, చుట్టములు, యెరుగువారలు, పొరుగువారలు—యింత మందియు నడుములను బిగించుకొనియే యున్నారు. బంధువర్గమంతయు వచ్చియున్నది. ఇల్లంతయు జనముతోఁ గిటకిట లాడుచున్నది. ప్రత్యేకము వంటబ్రాహ్మణుని గూడ నేర్పాటు చేసియున్నారు. నాకూపిరి సలుపుటయే లేదు. కరటకశాస్త్రి సాపాటున కచటనే జెప్పుకొనియున్నాఁడు. స్థూలసోదరుఁడు అశ్వనీభరణీ కృత్తికాది నక్షత్రముల లెక్కించుచు పంచాంగమును బరీక్షించుచున్నాఁడు. అద్వైతమూర్తి మరణశాసనమును బదిదినముల క్రిందటనే పూర్తి చేయించుకొని వెళ్లెను. ముని మ్రుచ్చులరాయఁడు తనయింటికి భద్రముగ దొడ్డివైపున నొకటియు వీధివైపున నొకటియు నయిదులీవర్ల తాళమును దగిలించి వచ్చి "తమతమ పాత్రసామగ్రులను రాజవీధికి ఒప్పగింత సేయనగు"నని యెల్ల

రకును వేదాంతమును బోధించుచున్నాఁడు. సోదర దేశభక్తుల ముఖములు వెలవెల లాడుచున్నవి. దంభసంస్కారుఁడు రైలు దిగి యప్పుడే వచ్చి "ముందుసంగ తేమిటి?" యనుచు సన్నిద్ధుఁడగు సైనికునివలె నాందోళన మందుచున్నాఁడు. ఒక వృద్ధ బ్రాహ్మణుఁ డరుదెంచి యెద్దియో తన రామాయణమును జెప్పుకొనుచు బాష్పజలములు విడచుచుండెను. "ప్రాణస్నేహితుని జూడఁబోవుచుండెను గాబోలు" యనుచు నొక పొట్టి బ్రాహ్మణుఁడువచ్చి కిర్రుచెప్పులజోడును విడచి భుజమును సవరించుకొనుచుండెను. ముఖముపై స్ఫోటకపు గుర్తులుగల యొక పొడుగు మానిసి యాతని ప్రక్కనే నిలచియుండెను. ఇట్లు సృష్టియం దొకే స్థానమున నొకే ధర్మకార్య నిర్వహణమున కేర్పడిన యిరువుర పురుషులలో నొకఁడు పొట్టిగను మఱియొకఁడు పొడుగుగను యేల నిర్మాణము నందవలయునో యనెడి సంశయాంశము ప్రస్ఫుటముగఁ బ్రతివాని మనస్సును బాధించుచుండెను.

పాపము ! ఆ కపటమహాశయుని భారమును నేనేమి మోయుచున్నాను ! సర్వేజనా స్సుఖినోభవన్తు. ఆ పరమేశ్వరుడా మహానుభావునికిఁ జిరాయురారోగ్యైశ్వర్యముల నొసఁగనిమ్ము. నేను అడ్డు పిటీషనును బెట్టను.

(నేపథ్యమున)

కపట మహాశయునికిఁ బ్రాణభయము లేదనియు, రోగికి విశ్రాంతి మిగుల యవసరమనియు, డాక్టరులు చెప్పుచున్నారు. కావున మిత్రులందరును దమతమ యిండ్లకుఁ బోవుదురుగాక !

పంచమాంకము : సప్తమ రంగము.

(ప్రవేశము : సరోజినీ దేవి)

సరో—(స్వగతము)

గీ॥ తండ్రి ! లోకేశ ! పరమాత్మ ! ♦ ధర్మనిరత !
కపటభక్తుని మాయలఁ ♦ గల్లజేసి

కనగ మమ్ములు నీదు ♦ కీర్తికంట నెపుడు
భక్తి సిదె సమస్కారంబు ♦ బరపు చుంటి.

(నేపథ్యమున)

ఎవరమ్మా అచ్చట! మీరు తెలిసియున్న యెడల మా కపటయ్యగారి ఆరోగ్య మెట్లున్నదో తెల్పుడు

సరో—నీ వెవరవు? నీ పేరేమి?

(మరల నేపథ్యమున)

నేను చిలువమ్మను.

సరో—ఓహో! నీవా! చిలువమ్మ వా? ఆయన ఆరోగ్య మిప్పుడు క్రమముగనే యున్నది. నీకు నా సందేశ మొక టున్నది.

గీ॥ చిలువవే యౌదు వో నల్ల ♦ గలువకంఠి!
చిలువరా జని తలంచితో ♦ తులువ రాజు
పేరు జూచిన మాత్రాన ♦ బెదిరి పోకు
రామరా జెల్లఁ గాడు శ్రీ ♦ రామరాజు.

ఆ కపటమహాశయునికి నీవైనను గొంచెము సన్మార్గోపదేశమును జేయుము.

గీ॥ చెప్పదగినట్లు బుద్ధులఁ ♦ జెప్పు మమ్మ!
భువిని యువిసీతు నీతుగా ♦ జేయు మమ్మ!
తులువతనమును వదలు మ ♦ న్దెలుపు మమ్మ!
భరతమాతయు సిన్నుఁ గా ♦ పాడు నమ్మ!

(నిష్క్రమించును)

పంచమాంకము: అష్టమ రంగము.

(ప్రవేశము: కపట మహాశయుడు)

కపట—(స్వ)

సీ॥ కుడిభుజ మనుకొన్న ♦ కుజనుఁడౌ కరటుతో
భేదంబున న్గంటి ♦ భిన్నగతిని

అత్యంత ప్రియమిత్రుఁ డా ♦ యుహాంశ్వావుండు
గనరాఁడు కలనైనఁ ♦ గనికరమున
తోడు నీ డని పొంగు ♦ జోడు దైవికరావు
నిర్దయ నాపైన ♦ నెఱకసాగె
నన్జూచి వెఱగందు ♦ నా దంభసంస్కారుఁ
డెటకేఁగె నా నీచంపు ♦ గరువబుద్ధి

గీ॥ సర్వశల్యుండు పారెను ♦ స్వార్థుఁ డగుచుఁ
గుబ్జశిష్యుని గన మహా ♦ క్రుద్ధుఁడయ్యె
వల్కె మునిముచ్చు యీనాడె ♦ వక్రగతిని
మూర్తి దూరదృష్టుఁ డిఁకను నా♦మోలరాడు.

గీ॥ హితులు యెల్లరు దెలిసి నా ♦ హీనబుద్ధి
నన్ను వీడిరి మెల్లగ ♦ నయాత భయాత;
ధనము యిడరాదు సౌఖ్యంబు ♦ దలఁచి చూడఁ
బ్రాణ ముండియు లే నట్టి ♦ ప్రాణి నైతి.

నే నన్న నెల్లరకు సింహాస్వప్నముగ నుండెడి స్థితి నేటి కెల్లు మారిపోయె! బడికిఁ బోవు చిన్నిబాలుఁడు సహితము మార్గమధ్యంబున నను గన్నచో 'అహాహో! కపటదేశభక్తా! క్షేమమా?' యని ప్రశ్నింపఁ దొడఁగె. నాగృహంబునకు నలు ప్రక్కల గోడలపై నే యర్ధరాత్రియో "ఇందు కపట దేశ భక్తుఁ డున్నాఁడు! జాగ్రత!" యని యెవ్వరో కొంటె బాలురు బల్త్రయక్షరములతో వ్రాసియుండిరి. ఇంతకు మించిన హైన్యత యేమి యుండఁగలదు! జీవితమందలి ప్రతి యడుగు నకును సోదరమానవుని యెడ నా విధికృత్యమును నెరవేర్పు చుంటిననియెంచక యెల్లపుడు నేరికో యొకరి కుపకారము జేయుచుండెడి వాఁడననియే దలంచుచుండెడి వాఁడ. భారత వర్షంబున నా దురదృష్టిమూర్తి యొక్కఁడే నాయెడ నిర్భయుఁడై నా నీచ బుద్ధిని గూర్చి నన్నదలింపఁ గలిగెను. ఈతనే నాకు నిజమిత్రుఁడు.

ఎంద రెందర జీవనముల నా పొట్టను బెట్టుకొంటిని! ఎంద రెందర మనములు నా పరుషభాషణముల మూలమునను నా దుష్టప్రక్రియల చేతను నొప్పించితిని! ఎన్నెన్ని కుటుంబములు నన్నుంచి విలవిలలాడుచున్నవి! ఎంద రెందరపై నాతీవ్రదృష్టుల నిగిడించి వార లందరకును నా యెడ నొకవిధమగు నేహ్యాతను బురికొల్పియుంటిని! ప్రపంచమం దంతటను నాకు ముఖ్యులని యెంచదగిన బందుగులును మిత్రులును గూడ విరోధులుగ దేలిరి. చిట్టచివరకు రాజకీయ వ్యవహారముల యందును బండితవరులచే నతి హీనముగఁ బరిగణింపఁ బడితిని. ఆ మహాత్ముఁడు మాత్రము నా దుష్టకపటజీవితము నెఱుంగక యింకను నన్ను గుణవంతునిగఁ దలంచుచుండెను. ఆ మహానుభావుడు మాత్రమీ మోసమున కెంతకాలము లోను గాఁగలఁడు!

నాకిఁక మరణమే శరణ్యము! చావునుండి దప్పించుకొని మఱల లేచితిని; మరణించినను బాగుండెడిది. (కొంచె మాలకించి) ఆత్మహత్యను జేసికొందునా? వలదు! వలదు! అట్టిది బిఱికివాని కార్యశూరత. కపటమహాశయుం డాత్మహత్య జేసికొని ప్రాణముల విడిచెనని ప్రపంచమున జెప్పుకొనుటకంటె సిగ్గుబాటుకార్య మేమి యుండగలదు?

శా॥ భీరుల్ మృత్యువు రాకమున్నె మృతులై • బేలల్వలెన్గాంతుగా
వీరత్యేలనో జావుయన్నమది నీ • వీక న్భయంబంద ! నె
వ్వారల్లప్పగ లేరు చావు యని దె • ల్వన్నేరొ చోద్యంబగున్
ధీరుల్మాత్రము మృత్యువన్ననిఁక నా • తీరున్గనర్ రారుగా.

హృదయమా! శాంతింపుము! ఆర్యకుమారా! భయమందకుము.

గీ॥ భరతపుత్రుండ! పిఱికివై • ప్రాణహత్య
బూనుకొన నీకుఁ దగదు య • జ్ఞాని వగుచు

కలదు పరమాత్మ నీలోనఁ ♦ గనుల దెరచి
చూడు! నీ కగు మార్గంబుఁ ♦ జూపఁగలదు.

ఇన్ని దినములనుండియు నీ యంతరాత్మను నేను మరచియే యుంటిని. అజామిళుఁ డెట్టి దుష్టజీవితమును గడపినను మరణాసన్న సమయంబున దన కుమారుని "నారాయణా" యని బిలుచుటచే నా భగవంతు డాతని మనంబునను స్ఫురించి యాతని కైవల్యమునకు దారిజూపెను. హిందువులలో భగవన్నామమునే బూజింతురు. భక్తులెల్లరును రాముఁడనియుఁ గృష్ణుఁడనియుఁ నారాయణుఁడనియుఁ శంకరుఁడనియు, మహాదేవుఁడనియు, దమతమ నమ్మకముల ననుసరించి తన్నామములఁ దఱచుగా స్ఫురించుచుందురు.

దేవుఁడనన్నను, ఆత్మయనన్నను, తలిదండ్రులనన్నను, మిత్రులన్నను, బాంధుకోటి యన్నను పేరిమ గౌరవములు లేని నాకు నేను బూజింపఁబోవు భగవంతునికే నామము నిచ్చుటకును దోచకున్నది. కావున, నా కా భగవన్నామమును స్మరియించి యానందించు భాగ్యమే లేకపోయినది. ఎట్లయినను, భగవంతుఁడు, నిశ్చితమైనట్టియు నుత్కృష్టమైనట్టియు తేజస్సుతో గూడిన సర్వాంతర్యామియై యుండుటయం దేమియు సందియము లేదు. మఱియు, సామాన్యునికంటె నే నధికుడను గానని దెలిసికొనుట కింత కాలము పట్టినది! నా జీవితమందు గొప్ప సందిగ్ధావస్థ సంప్రాప్త మయ్యెడిని. ఈ సందర్భమునం దెట్లు నడచుకొనవలసినదియు నిర్ణయింప సమయ మాసన్నమైనది. మునుజూచిన నుయ్యి వెనుకఁ జూచిన గొయ్యి. భరతపుత్రా! నీ బుద్ధికుశలతను గనఁబరచుట కిదియే మంచితరుణము. బాగుగ నాలోచింపుము. భయ మందకుము. ధైర్యమును వహింపుము. (ఆలోచనను సూచింపుచు) స్ఫురించినది. ఆఁ. లేదు—లేదు—అవును—అవును—కాదు—కాదు. ఎవ రక్కడ? ఎవరును లేరే! ఎవరో పలుకుచున్నట్లున్నది. బాలకృష్ణుఁడు

కనఁబడుచున్నాఁడే! బాలకృష్ణా! నీ చక్రాహుతికి నేను గంసుఁడనే యగుచున్నట్లున్నాను. ఏదీ! ఎవరును గానరారే! నాలో నేనె భ్రమప్రమాదము నందుచుంటిని గాబోలు! దురదృష్టమూర్తి! (ఇటు నటు బరికించి) నీవాక్కు వినఁబడుచున్నట్లున్నదే! నీ వెక్కడ నుంటివి? మాఱు పల్కవేమి? ఎవరును గానరారే! ఇదియు నొక భ్రమయే! హృదయమా! శాంతింపుము. ఆవేదన నందకుము. ఈ రాత్రియంతయు శాంతముగ నాలకింప వచ్చును.

గీ॥ కీర్తి—కాంచనతుల్య మహా ♦ కీర్తి కాంత
పాఱె నేనును గను గాన్క ♦ పాపబుద్ధి
శాశ్వతము యెద్దొ యదియు వి ♦ నాశమందె
మృగ్య మది యేదొ నాలోన ♦ నైక్యమందె.

గీ॥ చూడ నీవల మోహంబు ♦ శూన్యమయ్యె;
కనఁగ నావల సర్వ మ ♦ గాధ మయ్యె
ప్రాణమందునఁ దీపియుఁ ♦ బాసి చనియె;
మరణ మాసింప నదియును ♦ మాయ మయ్యె;
యేమి టగు నొక్కొ కర్తవ్య ♦ మెఱుఁగ పడదు.

(నిష్క్రమించును)

(ప్రవేశము : కుబ్జ రాజకీయవేత్త)

కుబ్జ—(స్వ)

అబ్బా! మా గురువుగారగు కపట మహాశయుని యొక్క హృదయము కేవలము రాతితోఁ జేయబడినదియే యని చెప్ప వచ్చును. అట్టివాఁడు కూడ నేఁడు ఆయనకుఁ గలిగిన కష్టములకు ధైర్యమును వీడక తప్పినదికాదు. ఆతని చిన్నకుమార్తె మరణించినట్లు చెన్నపురినుండి తంతివార్త వచ్చినది. పెద్దకుమార్తె కాలుజారి నూతిలోఁ బడి కొనయూపిరితో నుండియున్నది. నాల్గు దినముల క్రిందట భార్యకు మనసు కొంచెముగా జలించినది. ఆమె నిండు జీవముతో నున్న తనకుమారుఁడు మరణిం

చిన ట్లేడ్చుచుండును. మా గురువుగా రద్వైతమూర్తిని కలత నిద్రలో దిట్టుచుండును; ఏలనో ఆయన రేయింబవళ్ళు దుఃఖించుచుండును. మా గురువుగారికి మతియే చెడిపోయినది. ఈరాత్రి యెట్లు తెల్లవారునో తెలియకున్నది. మా కందరకును ఆ భగవంతుఁడే సహాయపడును గాక !

[ప్రవేశము : కపట మహాశయుఁడు]

కపట—

గీ॥ జీవహితమయ్యె నంటి ని ♦ ర్జీవియట్లు
దిక్కులే దింక నాకును ♦ దేవు డప్పి
పాపినైతిని యీశుకుఁ ♦ బామరుసకు;
కరటకా! యిట్టులగు నంచు ♦ నెఱుఁగనైతి.

కొంచెము విశ్రమించెదను గాక ! (పరుండును)

(నేపథ్యమున)

హల్లో! బోగస్ పేట్రియట్! వేకప్! అహా! కపట దేశభక్తా! నిద్రలెమ్ము! అరే ఝూటా దేశభక్తా! నమ్మక్ హారాం! ఉఠోరే! అడే! తిరుటు దేశభక్తా! ఎవళ తూకం! గెటప్ రే! సృష్టియందలి పరమాణువు లన్నియు సర్వకాల సర్వావస్థలయందును సజీవములై చలనము నందుచున్నవి. ఇయ్యది యవిచ్ఛిన్న స్వభావ శాసనము. ఇట్టి సందర్భమున నీకు శాంతనిద్ర యెట్లు వచ్చుచున్నది? లెమ్ము! నన్ను పిచ్చివాఁ డనుకొనుచుంటివా? అవును పిచ్చివాఁడనే! నీవు గావించిన పిచ్చివాఁడనే. ఇంకను నీకు తెలివి రాలేదా? నిద్రలెమ్ము. (బిగ్గరగా) ఒకటి-రెండు-మూడు - యింతవరకే కష్టము; తరువాత కష్టము లేదు. తెలిసినదా ? అర్థమైనదా ? బోధపడినదా ? మనస్సునకు నచ్చినదా ? నాటినదా ? నేను పిచ్చివాడనని ప్రపంచ మంతయు ననుకొనును. ప్రపంచమున కంతకును బిచ్చియని నే ననుకొనుచుందును. ఇదియే సుమా

పిచ్చివాని లక్షణము! (తనలో) శహబాష్ ! పిచ్చివానివలెనే నటించితిని.

కపట—అహా! ఈ పిచ్చివాఁడు దన భ్రిమావేశ సంభాషణలయం దెంత జ్ఞానమును వెలువరించుచున్నాఁడు ! నా కాత్మశాంతి లేకున్నది. ఈ యర్ధరాత్రియం దిట్లు సంచరించు బిచ్చివాని కంటె నా యాధిక్యత యేమియు గానకున్నది. "నీవు గావించిన పిచ్చివాఁడనే" యనుచున్నాడే. ఈ పిచ్చివాఁ డెవఁడై యుండనోపు ? (కొంచె మాలకించి) ఆతఁడై యుం డునా ? ఆతఁడేనా ! ఆఁ ! హా ! హా ! దైవమా ! ఓరీ కరట కాధమా !

గీ॥ నేన దుష్టుఁడ నైయుంటి ♦ నిజపుబుద్ధి
నీదుస్నేహంబు నమకూర ♦ నీతిబాసి
అగ్ని కాహుతి యాద్యంబు ♦ అమరిసట్లు
బరిణమించెను మనయొక్క ♦ పాపక్రియలు.

హృదాగ్నిజీ! నీవెచ్చట నుంటివి ? ఎట్లుంటివి? నన్నెపు డైనఁ దలఁతువో లేదో!

గీ॥ కనులఁ గనుచున్నమాత్రనే ♦ గనఁగ నగును;
కనుల గనకున్న దూరమా ♦ మనములకును
యిదియె హృదాగ్నిజ్య మందలి ♦ యింద్రజాల
మనుచుఁ దెలుతురు జ్ఞానులై ♦ కనెడివారు.

ఈ కపటజీవితమునందు మనస్సున కే వేళ యందును ఆం దోళనమే; యింతటనుంచి నిశ్చితమగు నా ప్రేమ నెల్లరపై వెదజల్ల వలయును. ధనార్జనయం దాస విడువవలయును. పరధనముల నాసింపరాదు. భగవన్నామమును నేనును స్మరిం చెదను గాక !

శ్లో॥ రఘుపతి రాఘవ రాజారాం । పతిత పావన సీతారాం
సుందర మాధవ మేఘశ్యాం । గంగా తులసీ సాలిగ్రాం.

(యవనిక జారును)

## పంచమాంకము - నవమ రంగము.

[ప్రవేశము : యథార్థశాస్త్రి, రామదాసు, దైవికరావు, ఉబ్బ రాజకీయవేత్త, కరటకశాస్త్రి, దమనక పంతులు.]

యథార్థ—నేడుగా మన మా మహావిష్ణుయొక్క యాజ్ఞ ననుసరించి కపటమహాశయునకు పట్టాభిషేక మహోత్సవమును జరుప తరుణ మాసన్నమైనది. ఆతనియొక్క పశ్చాత్తప్త హృదయమే యాతని నీ గౌరవమున కర్హునిగా నొనర్చినది.

గీ॥ తల్లి భారతమాతయుఁ ♦ దల్లడిల్లి
దైవ సాహాయ్యమునకునై ♦ దగఁగఁ గొల్చి
కపటభక్తుని భారంపు ♦ కథను దీర్చ
మనకుఁ గైదోడుపడ నయ్యె ♦ మంగళంబు.

[ప్రవేశము : కపట మహాశయుఁడు]

నేటినుంచి మనమితుఁడగు కపటమహాశయుని కా నామమును దప్పించి సత్యదేశభక్తుం డను నామము నిడ మీ యందర యంగీకారమును గోరెదను.

అందరు—సంతోషము ! సంతోషము !

కపట—మీరందరును నాదుర్ణయముల క్షమింప గోరెదను. నామిత్రులగు నద్వైతమూర్త్యాది సుర్మదులు తా మొనర్చియున్న పాపఫలము ననుభవించుచునే యుండిరి.

గీ॥ కాలచక్రంబె ఖండించు ♦ ఖలుల మదము
భరతమాతను వీడెను ♦ భార మెంతో
తమసి జేసిన పాపంబు ♦ దననెగొట్టె
సాధుబాధయు నెల్లెడ ♦ సాగిరాదు.

రామ—ఇదియే మనకథానాయకునకుఁ బట్టాభిషేకమహోత్సవముగ నెంచుడు. దైవికరావూ! ఆమహాశయుని యీ పుష్పాలంకృతునిగ జేయుము. భారతదేశమునకుఁ గళ్యాణ మగుగాక!

యథార్థ—గీ॥ క్షితిని స్వారాజ్యమే ప్రజాక్షేమ మనుచుఁ
దపసు జేసెడి యాదేశ • తతులు యెల్ల
నీప్సితములను జెందంగ • నిలను యోర్చి
యీశ్వరుని దోడుకై నిరీ • క్షించవలయు.

ఆ శ్రీకృష్ణపరమాత్ముని సంపూర్ణభక్తియుత ప్రేమగౌరవములతో నారాధించు యారాధికాదేవి ననుసరించి మనమును ఆమహానుభావుని స్మరింతము.

పాట.

1. నీగీతి విశ్వమంతా గొంతువిడిపాడ - నీతోడ ప్రాణలీలా తాండవమ్మాడ - ఓదివ్య గాయకా - ఓసుంద రాకార - యేది యింకొక్క మా - రూదరా నీ మురళి॥ (పల్లవి)

2. నాలోన నేడె బృం-దావనము విరిసినది-నాలోన నేడె యము-నా తటిని మొరసినది - యే వసంతా నిలమొ - యేగాన కలకలమొ యీనా యెడద నిండా - నిండిపోయినది ॥ఏది॥

3. ఆనంద లేశమైనా - నోచుకో లేదురా - నా ప్రవాస పాషాణ జీవనపు - భాగ్యసుమ వాసనలా - పుణ్యఫల మాధురులా - నీ పాటతీపి నేడే పొంగుచున్నవిర ॥ఓదివ్య గాయకా॥

మంగళం

సమాప్తము.